RNI No : APTEL 2020/80757

www.sreeprasthanam.in

శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక

# అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా పాలన

## అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

గుంటూరు,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ): అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్ పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే ముస్తాఫా తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. రాష్ట్రం ఎటువంటి పరిస్థితుల్లో ఉందో ప్రజలకు వివరించి, పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు జగన్ ఏవిధంగా కష్టపడుతున్నారో తెలియజేయాలని సూచించారు. ఈ ఎన్నికల్లో వైసిపి మరోమారు విజయం సాధిస్తుందని అన్నారు. ఇందుకోసం జగన్ సభలకు వస్తున్న జన ప్రభంజనమే నిదర్శనమని అన్నారు. జగన్‌కు వస్తున్న ఆదరణ అంతాఇంతా కాదన్నారు. పరిశ్రమల స్థాపనతో ఉద్యోగాల కల్పన సాధ్యమవుతోందని, ఆ దిశగా ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు.

విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

పెరుమాళ్ళ వర ప్రసాద్

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386 85220 22029

Land Line No : 08517 224194

కర్నూలు సంపుటి : 03 సంచిక : 365 బుధవారం 17-04-2024 పేజీలు :04 వెల:రూ.2.00

# శ్రీరామ నవమి వేడుకలపై 'తృణమూల్' కుట్ర: ప్రధాని మోదీ



కలకత్తా:శ్రీరామనవమి వేడుకలను అడ్డుకునేందుకు తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) కుట్ర పన్నిందని ప్రధాని మోదీ ఆరోపించారు. మంగళవారం(ఏప్రిల్ 16) పశ్చిమబెంగాల్‌లోని బలూర్‌ఘాట్‌లో జరిగిన ఎన్నికల సభలో మోదీ ప్రసంగించారు.'అయోధ్యలో రామ్‌లల్లా ప్రతిష్టాపన జరిగిన తర్వాత జరుగుతున్న మొదటి రామనవమి వేడుక ఇది, రామ్‌నవమి వేడుకలను ఆపేందుకు టీఎంసీ ఎల్లప్పుడూ ప్రయత్నిస్తుంది.ఎన్నో కుట్రలు చేస్తుంది. కానీ చివరికి నిజమే గెలుస్తుంది. ఈసారి రామ్‌నవమి వేడుకలు జరుపుకునేందుకు కోర్టు అనుమతిచ్చింది. రామ్‌నవమి ఊరేగింపు అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగి తీరుతుంది. ఇందుకుగాను బెంగాల్ సోదరులు, సోదరీమణులకు నేను అభినందనలు తెలుపుతున్నాను'అని మోదీ అన్నారు.

# రొయ్యకు మీసం, బాబుకు మోసం పుట్టుకతో వచ్చినవే : ఏపీ సీఎం జగన్

అమరావతి : ఏపీలోని ప్రతిపక్ష నాయకులపై సీఎం వైఎస్ జగన్ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా భీమవరంలో నిర్వహించిన మేమంతా సిద్ధం కార్యక్రమంలో మాట్లాడారు. కొంగ జపం చేస్తున్నావని చంద్రబాబు ను, పెళ్లిళ్ల వ్యవహారాన్ని పవన్‌కల్యాణ్ ను ప్రశ్నించినందుకు తనపై కోపాన్ని పెంచుకున్నారని ఆరోపించారు. రాళ్లు వేయండి.. అంతం చేయండని పిలుపునిస్తున్నారని ఆరోపించారు.రొయ్యకు మీసం, బాబుకు మోసం పుట్టుకతో వచ్చినేవనని దుయ్యబట్టారు. ఏపీలో అమలవుతున్న సంక్షేమ , రైతు రాజ్యాన్ని చంద్రబాబు కూటమి అంతం చేయాలని చూస్తుందని ఆరోపించారు. పేదలకు మంచి చేయడం వల్ల ఓర్వలేక అన్ని పార్టీలు కలిసి ఒక్క జగన్ మీద దండయాత్రలు చేస్తున్నారని విమర్శించారు. ఐదేండ్లలో లంచాలు, వివక్ష లేకుండా 2.72 వేల కోట్లు సంక్షేమానికి ఖర్చుచేశామని తెలిపారు.అన్ని వర్గాల



సంక్షేమానికి కృషి చేశామని వివరించారు. 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసినా చంద్రబాబు పేదలకు మంచి చేసే పథకం ఏది అమలు చేయలేదని, సాధ్యం కాని హామీలు ఇస్తున్న వారిపై ఓటు వేసే ముందు జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

## 18 మంది మావోయిస్టులు మృతి



రాయ్‌పూర్ : ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి తుపాకులు గర్జించాయి. కాంకేర్ జిల్లా కల్పర్ అడవిలో జరిగిన ఎదురుకాల్పుల్లో తూటాల వర్షం కురిసింది. ఈ తూటాలకు 18 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఎదురుకాల్పుల్లో బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్, ఇద్దరు జవాన్లకు తీవ్ర గాయాలయ్యాయి. చోటి బిటీయా పోలీసు స్టేషన్ పరిధిలోని కల్పర్ అడవిలో పోలీసులు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నట్లు సమాచారం. ఘటనాస్థలి నుంచి ఏకే47 తుపాకులు, ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.


# వీరేశలింగం పోరాటం చిరస్మరణీయం: చంద్రబాబు



అమరావతి: సామాజిక దురాచారాలపై వీరేశలింగం పోరాటం చిరస్మరణీయమని మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తెలిపారు. కందుకూరి విరేశలింగం పంతులు జయంతి సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బాబు మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ వ్యవస్థలో అవినీతిని ఆనాడే ఎత్తి చూపామని, మహిళల అభ్యున్నతికి బాటలు వేయడంలో టిడిపికి ఆయనే స్ఫూర్తి అని కొనియాడారు. గతంలో విద్యుత్ బిల్లులు రెండు వందల రూపాయలు వచ్చేందని, ఇప్పుడు రూ. 600 నుంచి రూ.1000 వస్తుందని బాబు మండిపడ్డారు. సరాసరి రూ.500 కరెంట్ బిల్లు అనుకుంటే జగన్ మోహన్ రెడ్డి ఈ ఐదు సంవత్సరాలలో లక్ష కోట్లు దోచుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో పెట్రోల్, డీజిల్ ధరలు రూ.70 ఉండేవని, ఇప్పుడు రూ.110 చేరుకుందని, జగన్ ప్రభుత్వం 1.3 లక్షల కోట్లు దోచుకుందని దుయ్యబట్టారు. నిత్యావసర, కూరగాయాలు, సిమెంట్, స్టీలు ధరలు విపరీతంగా పెరిగాయన్నారు.

# చంద్రబాబుకు సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు


అమరావతి : ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో అరెస్ట్ అయి మధ్యంతర బెయిల్‌పై ఉన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కు సుప్రీంకోర్టు పలు ఆదేశాలు జారీ చేసింది. కేసు పూర్తయ్యేంతరకు సుప్రీం ఇచ్చిన ఆదేశాలను ఉల్లంఘించ వద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తు కేసు విచారణను మే 7వ తేదీకి వాయిదా వేసింది.స్కిల్ కేసులో ఏపీ సీఐడీ గత ఆగస్టులో చంద్రబాబును అరెస్టు చేసి 52 రోజుల పాటు జైలులో ఉంచింది. అయితే చంద్రబాబు ఏపీ హైకోర్టును ఆశ్రయించడంతో కేసు విచారణలో ఉండగా కేసుపై ఎలాంటి ఆరోపణలు చేయవద్దని ఆదేశాలు జారీ చేస్తూ మధ్యంతర బెయిల్‌ను ఇచ్చింది. సీఐడీ వాదనలను ఏపీ హైకోర్టు పట్టించుకోలేదని ఆరోపిస్తూ ఏపీ సీఐడీ, ప్రభుత్వం చంద్రబాబు మధ్యంతర బెయిల్‌ను రద్దుచేయాలని దాఖలు చేసిన పిటిషన్ మంగళవారం కేసు విచారణకు వచ్చింది.కోర్టులో కేసు విచారణలో ఉండగా చంద్రబాబు కుమారుడు నారా లోకేష్ సీఐడీ, అధికారుల పేర్లను రెడ్ డైరీలో నోట్ చేసుకుంటున్నామని, తాము అధికారంలోకి వచ్చాక అధికారులపై చర్యలు



తీసుకుంటామని హెచ్చరిస్తున్నారని కోర్టులో సీఐడీ వాదనలు వినిపించింది. ఈ హెచ్చరికల ప్రభావం అధికారులపై పడే సూచనలున్నాయని, ఇది కోర్టు ఉల్లంఘన కిందకే వస్తుందని చంద్రబాబుకు మధ్యంతర బెయిల్‌ను రద్దు చేయాలని సీఐడీ తరుపు న్యాయవాదులు కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు ఏపీ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను ఉల్లంఘించరాదని సూచిస్తూ కేసు విచారణను మే 7వ తేదీకి వాయిదా వేసింది.

# 1996 శిరోముండనం కేసులో కీలక తీర్పు

విశాఖపట్నం: 1996 నాటి శిరోముండనం కేసులో విశాఖ ఎస్సీ, ఎస్టీ కోర్టు మంగళవారం కీలక తీర్పు వెల్లడించింది. శిరోముండనం చేసినట్లు ఎలాంటి ఆధారాలు లేవని పేర్కొంది.దాడి కేసులో మాత్రం మొత్తం 10 మందిని దోషులుగా కోర్టు గుర్తించింది. ఈ పది మందిలో ఒకరు మృతి చెందారు. నిందితులకు అట్రాసిటీ కేసులో 18 నెలల జైలు శిక్ష విధించింది. ?ఒక్కొక్కరికి 42,000 రూపాయల చొప్పున 3,78,000 జరిమానా విధించింది.ఈ కేసులో 28 ఏళ్లపాటు వివిధ కోర్టుల్లో కేసు విచారణ కొనసాగింది. విశాఖ కోర్టులోనూ సుదీర్ఘకాలం విచారణ జరగ్గా.. ఎట్టకేలకు తీర్పు వెల్లడించింది. కోర్టు దోషులుగా గుర్తించిన పది మందిలో రాజకీయ నాయకుడు తోట త్రిమూర్తులు ఒకరు. నేరం జరిగినప్పుడు త్రిమూర్తులు టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్నారు.1996లో చంద్రబాబు సీఎంగా ఉండగా డిసెంబర్ 29న ఈ ఘటన జరిగింది. వెంకటాయపాలెంలో అయిదుగురు దళితులను చిత్రహింసలు పెట్టారని, వారికి శిరోముండనం చేశారని కేసు నమోదయింది. భారతీయ శిక్షాస్మృతి 342, 324, 506 లతోపాటు ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం సెక్షన్ 3 లతో రామచంద్రాపురం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు 28 ఏళ్ల పాటు విచారణ జరిగి ఈ రోజు తుది తీర్పు వెలువడింది.1994లో జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో రామచంద్రపురం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా తోట త్రిమూర్తులు అసెంబ్లీకి ఎన్నికయ్యారు. అనంతరం1995లో తెలుగుదేశం పార్టీలో చేరి పార్టీ అభ్యర్థిగా రామచంద్రపురం నుంచి1999లో రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. అదే సమయంలో ఈ ఘటన జరిగింది. 2024లో జరుగుతున్న ఎన్నికల్లోనూ ఆయన పోటీ చేయనున్నారు. తొలుత శిక్ష విషయంపై ఆందోళన చెందినా.. కోర్టు 18 నెలల జైలు శిక్ష మాత్రమే విధించడంతో పోటీ చేయడానికి ఎలాంటి ఇబ్బందులు లేవని న్యాయ నిపుణులు చెబుతున్నారు. ఈ కేసులో బెయిల్ కోసం త్రిమూర్తులుతో సహా నిందితులందరూ దరఖాస్తు చేసుకున్నారు. నిందితులు హైకోర్టులో అప్పీలు చేసుకోవడానికి గడువు కావాలని కోరడంతో న్యాయమూర్తి వారికి తాత్కాలిక బెయిల్ మంజూరు చేశారు.



# ఎలక్టోరల్ బాండ్ల స్కీమ్..మోదీ డైరెక్షన్‌లో అతిపెద్ద స్కామ్ : రాహుల్ గాంధీ

ఎలక్టోరల్ బాండ్లు భారీ వసూళ్ల దందా స్కీమ్‌గా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అభివర్ణించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కోసం ఈ స్కీమ్‌ను బీజేపీ ప్రభుత్వం తీసుకువస్తే దాతల పేర్లను ఎందుకు దాస్తున్నారని ప్రశ్నించారు. ఎన్నికల బాండ్లు నరేంద్ర మోదీ




మాస్టర్ స్కీమ్ అని, ఈ పథకం వెనుక ప్రధాన సూత్రధారి ఆయనేనని రాహుల్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఎన్నికల బాండ్ల వివరాలు కోరిన తర్వాత కూడా డేటా విడుదలను అడ్డుకుంటున్నది ఎవరని ప్రశ్నించారు.ఎన్నికల బాండ్లు దోపిడీయేనని, వీధుల్లో మామూళ్లు వసూలు చేసే అతిపెద్ద వసూళ్ల స్కీమ్ ఇదేనని మండిపడ్డారు. కోజికోడ్‌లో ఎన్నికల ప్రచారంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల బాండ్లు ఎన్నికల్లో బ్లాక్ మనీని నిరోధించేందుకు ప్రవేశపెట్టారని, దీన్ని విమర్శిస్తున్న విపక్షాలు ఆపై పశ్చాత్తాపడతాయని ఏఎన్ఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని వ్యాఖ్యానించిన అనంతరం రాహుల్ ఎన్నికల బాండ్ల వ్యవహారంపై స్పందించారు.ఇక అంతకుముందు కోజికోడ్‌లో జరిగిన రోడ్‌షోలోనూ ఎన్నికల బాండ్ల పథకంపై మోదీ లక్ష్యంగా రాహుల్ విమర్శలు గుప్పించారు. అతిపెద్ద అవినీతి కుంభకోణాన్ని ప్రధాని మోదీ సమర్ధించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. భారత పారిశ్రామికవేత్తల నుంచి కోట్ల రూపాయలను ఎన్నికల బాండ్ల రూపంలో బీజేపీ దండుకున్నదని విమర్శించారు. ఎన్నికల బాండ్లు రాజ్యాంగవిరుద్ధమని ఈ ఏడాది ఫిబ్రవరిలో వీటిని సుప్రీంకోర్టు నిలిపివేసింది.

# భారత ఎన్నికల కమిషన్ కు సూక్ష్మ పరిశీలకులు కళ్ళు చెవులు వంటి వారు

## కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్

తిరుపతి, సూక్ష్మ పరిశీలకులు పోలింగ్ ప్రక్రియ సజావుగా స్వేచ్ఛగా పారదర్శకంగా జరుగుతుందా లేదా అని పరిశీలించి రిపోర్ట్ చేయడానికి ఎలక్షన్ కమిషన్ చే నియమించబడిన సాధారణ పరిశీలకుల ప్రతినిధిగా ఉంటారని,తమపై గురుతర బాధ్యత ఉందని, ఎలక్షన్ కమిషన్ కళ్ళు చెవులు సూక్ష్మ పరిశీలకులు అని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.మంగళవారం ఉదయం స్థానిక శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని శ్రీనివాస ఆడిటోరియం నందు సాధారణ ఎన్నికలు 2024 నిర్వహణలో సూక్ష్మ పరిశీలకులుగా నియామకం చేయబడిన వారికి ఉదయం, మధ్యాహ్నం రెండు బ్యాచ్ లుగా మొత్తం కలిపి 1200మందికి వారి బాధ్యతలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించగా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ...సూక్ష్మ పరిశీలకులు పోలింగ్ ప్రక్రియ సజావుగా స్వేచ్ఛగా పారదర్శకంగాజరుగుతుందా లేదా అని పరిశీలించి రిపోర్ట్ చేయడానికి ఎలక్షన్ కమిషన్ చే నియమించబడిన సాధారణ పరిశీలకుల ప్రతినిధిగా ఉంటారని, తమపై ఎంతో గురుతర బాధ్యత ఉందని, ఎలక్షన్ కమిషన్ కళ్ళు చెవులుసూక్ష్మ పరిశీలకులు అని అన్నారు.సూక్ష్మ పరిశీలకులుగా విధులు కేటాయించబడిన వారు తప్పక శిక్షణకు హాజరు కావాలని, గత ఎన్నికలలో పని చేసి ఉంటే ఆ అనుభవం ఈ విధులకు ఎంతగానో ఉపకరిస్తుందనితెలిపారు. ఎన్నికల విధులలో ఉన్న మనం అందరూ భారత ఎన్నికల కమిషన్ నియంత్రణలో ఉన్నామని స్పష్టం చేశారు. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజున సూక్ష్మ పరిశీలకులు ఎన్నికల విధులకు హాజరు కావాల్సిఉంటుంది అని అన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రంలో జరిగే ఓటింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు గల ఒక్కో పోలింగ్ స్థానానికి ఒక సూక్ష్మపరిశీలకులునియమించబడతారని తెలిపారు. మే13 న పోలింగ్ డే అని, ప్రతి పోలింగ్ కేంద్రంలో కనీస మౌలిక సదుపాయాల కల్పన చేశామని తెలిపారు. ఏదేని ఎన్నికల ప్రక్రియ లో ఇబ్బందులు, సమస్యలు ఉంటే వాటిని సంబంధితసెక్టరియల్ అధికారులకు, రిటర్నింగ్ అధికారులకు, సాధారణ ఎన్నికల అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాల్సి ఉంటుందని సూచించారు.

# జగన్ హయంలో ఆరు శాతానికి తగ్గిన పేదరికం

విజయవాడ,విజయవాడలో ముఖ్యమంత్రి జగన్ పై టిడిపి పార్టీ కు చెందిన వాళ్ళే దాడి చేసినట్లు ఆధారాలు ఉన్నాయి. విజయవాడలో సిఎం జగన్ పై దాడి జరగడం బాధాకరమని విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణుఅన్నారు. ఏపి మొత్తం సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు గతంలో ఎవ్వరూ చేయని విధంగా వైసీపీ ప్రభుత్వంలో జరుగుతున్నాయి. లక్ష 21 వేల మంది బ్రాహ్మణులకు సుమారు 800 కోట్లు పెన్షన్ లు, పథకాలు అందాయి. టిడిపి పాలనలో 27 వేలు పెన్షన్ లు బ్రాహ్మణులకు ఉంటే, నేడు వైఎస్ఆర్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 50 వేల పెన్షన్ లు సిఎం జగన్ అందిస్తున్నా. బ్రహ్మణ కార్పొరేషన్ కు సమృద్ధిగా నిధులు వచ్చాయి. 2019, 24 ఎన్నికల్లో బ్రాహ్మణుల కు చంద్రబాబు ఒక్క సీటు ఇవ్వలేదు. సిఎం జగన్ మోహన్ రెడ్డి బ్రాహ్మణులకు గుర్తింపు ఇచ్చారు. సామాజిక ధర్మం పాటించిన వ్యక్తి సిఎం జగన్ మోహన్ రెడ్డి. బ్రహ్మణ కార్పొరేషన్ ద్వారా అందరికీ సమన్యాయం జరిగింది. చంద్ర బాబు పాలనలో పెన్షన్ ఎందుకు పెంచలేదు, ఈరోజు ప్రభుత్వ సంక్షేమ పథకాలు కాపీ కొడుతున్నారు. మా నవరత్నాలు సంక్షేమ పథకాలు అన్ని చంద్రబాబు కూటమి కాపీ కొడుతున్నారు. లంటీర్ వ్యవస్థ ను కూడా కాపీ కొడుతున్నారు. 2014 లో మీరు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి.గతంలో ఇదే కూటమి శ్రీవారి పాదాల చెంత ప్రత్యేక హోదా హామీ ఇచ్చి ఇప్పటికీ నెరవేర్చలేదు. ఆరోగ్యశ్రీ ద్వారా ఒక్కొక్కరికి 25 లక్షలు లబ్ధి చేకూరుతుంది. చంద్రబాబు పాలనలో 12 శాతం పేదరికం ఉంది , నేడు సిఎం జగన్ మోహన్ రెడ్డి పాలనలో 6 శాతం కు తగ్గింది. సిఎం జగన్ మోహన్ రెడ్డి నీ పరుష పదజాలంతో టిడిపి నాయకులు ఉపయోగిస్తున్నారు. సోషల్ మీడియాలో సిఎం జగన్ పై దుష్ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ను గెలిపించాలని, తిరుపతి ఎమ్మెల్యే భూమన అభినయ్ రెడ్డి ను గెలిపించాలని బ్రహ్మణ సంఘాలను, పెద్దలను కోరుతున్నానని అన్నారు.

## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

**పెరుమాళ్ళ వర ప్రసాద్**

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386    85220 22029

Land Line No : 08517 224194

RNI Rgd NO : 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక

తెలంగాణ - శ్రీ ప్రస్థానం




Call : 8522022029, 9491628386

కర్నూలు సంపుటి : 04 సంచిక : 05    బుధవారం 17-04-2024    పేజీలు :04    వెల:రూ.2.00

# గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు: సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ ,గల్ఫ్ కార్మికులను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మంగళవారం గల్ఫ్ కార్మిక సంఘాల నేతలతో సిఎం రేవంత్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గల్ఫ్ కార్మికులను ఆదుకుంటామని చెప్పారు. రాష్ట్రంలో మొత్తం 15 లక్షల కుటుంబాలు గల్ఫ్ ఉపాదిపై ఆదారపడి ఉన్నాయన్నారు. ఏజెంట్ల చేతిలో చిక్కుకుని మోసపోకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఏజెంట్లకు చట్టబద్ధత ఉండాలని? రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు ఉన్నవాళ్లే ఏజెంట్లని అన్నారు. గల్ఫ్ వెళ్లే ముందు కార్మికులకు శిక్షణ ఇస్తామన్నారు.ప్రజాభవన్ లోనే గల్ఫ్ వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేస్తామని సిఎం తెలిపారు. సెప్టెంబర్ 17లోగా గల్ఫ్ వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేస్తామన్న రేవంత్.. సీనియర్ ఐఏఎస్ నేతృత్వంలో గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక వ్యవస్థను తీసుకొస్తామని తెలిపారు. బాధితులు ఎప్పుడైనా ప్రజాభవన్ లో సంప్రదించేలా బోర్డును ఏర్పాటు చేస్తామన్నారు. గల్ఫ్ కార్మికుల ప్రమాద బీమా రూ.5 లక్షలు ఇస్తామని.. గల్ఫ్ బాధిత పిల్లలకు మంచి చదువును అందిస్తామని సిఎం రేవంత్ హామీ ఇచ్చారు.

## శ్రీరామ నవమి వేడుకలపై 'తృణమూల్' కుట్ర: ప్రధాని మోదీ

కలకత్తా:శ్రీరామనవమి వేడుకలను అడ్డుకునేందుకు తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) కుట్ర పన్నిందని ప్రధాని మోదీ ఆరోపించారు. మంగళవారం(ఏప్రిల్ 16) పశ్చిమబెంగాల్‌లోని బలూర్‌ఘాట్‌లో జరిగిన ఎన్నికల సభలో మోదీ ప్రసంగించారు.'అయోధ్యలో రామ్‌లల్లా ప్రతిష్టాపన జరిగిన తర్వాత జరుగుతున్న మొదటి రామనవమి వేడుక ఇది, రామ్‌నవమి వేడుకలను ఆపేందుకు టీఎంసీ ఎల్లప్పుడూ ప్రయత్నిస్తుంది.ఎన్నో కుట్రలు చేస్తుంది. కానీ చివరికి నిజమే గెలుస్తుంది. ఈసారి రామ్‌నవమి వేడుకలు జరుపుకునేందుకు కోర్టు అనుమతిచ్చింది. రామ్‌నవమి ఊరేగింపు అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగి తీరుతుంది. ఇందుకుగాను బెంగాల్ సోదరులు, సోదరీమణులకు నేను అభినందనలు తెలుపుతున్నాను'అని మోదీ అన్నారు.




## కాంగ్రెస్ ఓ విష సర్పం.. గులాబీ చలిచీమల చేతిలో చావు దెబ్బ తప్పదు : కేటీఆర్



ఆదిలాబాద్ : కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కొంత మంది నాయకులు బీఆర్ఎస్‌ను వీడారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ముధోల్, నిర్మల్, కాగజ్‌నగర్‌లో పెద్ద నాయకులు పోయారు. అధికారం రాగానే మా వద్దకు వచ్చారు. అధికారం పోగానే మళ్లీ పోయారు. చలిచమీలు కలిసి బలమైన సర్పాన్ని ఎలా చంపుతాయో.. అదే పద్ధతుల్లో ఈ కాంగ్రెస్ అనే విషసర్పాన్ని గులాబీ జెండా కప్పుకున్న చలి చీమలే చావుదెబ్బ కొడుతాయని కేటీఆర్ పేర్కొన్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.పార్లమెంట్ ఎన్నికల్లో గట్టిగా పోరాడితే.. పక్కాగా గెలుస్తాం. ఆదిలాబాద్‌లో త్రిముఖ పోటీ ఉంటుంది. బీజేపీ, కాంగ్రెస్‌పై ప్రజలు మంట మీద ఉన్నారు. మొన్న ఇచ్చిన హామీలను ప్రజల్లోకి తీసుకెళ్దాం. లంబాడా, ఆదివాసీ సోదరులకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించాం. పోడు భూములకు పట్టాలు ఇచ్చుకున్నాం. సేవాలాల్ జయంతిని అధికారికంగా జరుపుకున్నాం. కుమ్రం భీం జల్ జంగల్ జమీన్ అని అంటే దాన్ని ఆచరణలో చేసి చూపించారు కేసీఆర్. ఇంటింటికి నీళ్లు ఇచ్చారు. ప్రతి ఎకరాకు సాగు నీరు అందించారు. హరితహారం పేరుతో జంగల్‌ను కాపాడారు. కుమ్రం భీం ఆశయాలను అలా కేసీఆర్ ముందుకు తీసుకుపోయారు. నాటి ప్రభుత్వాలు కుమ్రం భీంను గుర్తించలేదు, పట్టించుకోలేదు. జోడెన్‌ఘాట్‌లో కుమ్రం భీం స్మారక విగ్రహాన్ని ఏర్పాటు చేసి, అధికారికంగా జయంతి, వర్ధంతి ఉత్సవాలు నిర్వహించి, నిజమైన నివాళులర్పిచాం. కొత్తగా ఆసిఫాబాద్ జిల్లా ఏర్పాటు చేసి కుమ్రం బీం పేరు పెట్టి ఆయన ఆశయాలను నెరవేర్చాం అని కేటీఆర్ తెలిపారు.ఆనాడు ఇంద్రవెల్లిలో కాల్పులు జరిపింది కాంగ్రెస్ ప్రభుత్వమే. అదే ఇంద్రవెల్లికి రేవంత్ రెడ్డి వస్తాడు. సిగ్గు లేకుండా, మాటల్లో నిజాయితీ లేకుండా అమరవీరులకు క్షమాపణ చెప్పకుండా గిరిజనులను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుంది. ఇవన్నీ గ్రామాల్లో వివరించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజలకు ఉన్న భ్రమలు తొలగిపోయాయి. మే 13న కర్రుకాల్చి వాత పెట్టాలని చూస్తున్నారు. బీఆర్ఎస్‌ను గెలిపించాలని ప్రజలు సిద్ధంగా ఉన్నారు. అధికారం శాశ్వతం కాదు.. పోయింది అధికారం మాత్రమే.. కార్యకర్తల్లో పోరాట పటిమ తగ్గలేదు. గ్రామాల్లో కార్యకర్తలు గట్టిగా ఉన్నారు. పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీసీటీ, సొసైటీ ఎన్నికల్లో ఎగిరేది గులాబీ జెండానే అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

## కేంద్ర బృందాల దర్యాప్తు.. శ్వేత పత్రం విడుదల చేయాలని దీదీ డిమాండ్

కోల్‌కతా : కేంద్ర బృందాలు జరిపిన దర్యాప్తుపై శ్వేతపత్రం విడుదల చేయాలని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ డిమాండ్ చేశారు. అధికార పార్టీ టీఎంసీ అవినీతి చేసిందంటూ ప్రధాని మోదీ అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. పశ్చిమ బెంగాల్ జల్పాయిగురి జిల్లా మొయినాగురిలో దీదీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ర్యాలీలో అవినీతి ఆరోపణలంటూ రాష్ట్రంలో దర్యాప్తు చేసేందుకు కేంద్రం 300 కేంద్ర బృందాలను పంపింది. కానీ వారు ఒక్క ఆధారాన్ని కూడా సేకరించలేదని దుయ్యబట్టారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులపై ప్రధాని మోదీ రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలు ఉపాధి హామీ పథకం కింద పనిచేశారు. కానీ డబ్బులు చెల్లించ లేదని.. ఆ పథకం నిధులు ఏమయ్యాయి? అని ప్రశ్నించారు.బీజేపీ 'బెంగాలీ వ్యతిరేక పార్టీ' అని అన్నారు. నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజెన్స్ (ఎన్ఆర్సీ) ముసుగులో గిరిజనులు, దళితులు, ఓబీసలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు .బెంగాల్‌లో ఎన్ఆర్సీని అనుమతించబోమని ఆమె తేల్చిచెప్పారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో బీజేపీతో పోరాడుతున్నది టీఎంసీ మాత్రమేనన్న మమతా.. సీపీఎం, కాంగ్రెస్‌లు మాత్రం కమలం గెలుపు కోసం కలిసి పనిచేస్తున్నాయని ఎద్దేవా చేశారు.



## కవితకు బ్యాడ్ టైమ్.. బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

ఢిల్లీ: నేడు ఈడీ లిక్కర్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రెగ్యులర్ బెయిల్‌పై విచారణ మరోసారి వాయిదా పడింది. న్యాయమూర్తి కావేరీ భవేజా సెలవులో ఉండటం బెయిల్ పిటిషన్‌పై విచారణ ఈనెల 22వ తేదీకి వాయిదా వేశారు.ఇక?, రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌లో భాగంగా కవిత.. ఈ కేసులో తన పాత్రకు సంబంధించి ఎలాంటి ఆధారాలులేవని పేర్కొన్నారు. తనపై అక్రమంగా కేసు పెట్టారని చెప్పుకొచ్చారు. అలాగే, నిందితులు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా చేసుకుని తనను లిక్కర్ కేసులో ఇరికించారని కవిత చెప్పుకొచ్చారు.

తన పాత్రకు సంబంధించి ఎలాంటి సాక్ష్యాలు లేవని పేర్కొన్నారు.మరోవైపు.. కవిత వాదనలను ఈడీ అధికారులు వ్యతిరేకిస్తున్నారు. ఈ క్రమంలో ఈడీ వాదనలు ఇలా ఉన్నాయి..'కవిత లిక్కర్ కేసులో కింగ్ పిన్ అని, ఆప్–సౌత్ గ్రూపునకు మధ్య కవిత దళారీగా వ్యవహరించారు. లిక్కర్ స్కాంలో భాగంగా రూ. 100కోట్ల ముడుపుల వ్యవహారంలో కవితదే కీలక పాత్ర. ఇండో స్పిరిట్ ద్వారా తిరిగి ముడుపులు వసూలు చేశారు. కిక్ బ్యాగ్స్ చేరవేతలో కవిత కీలకంగా ఉన్నారు. సాక్ష్యాలు దొరకకుండా కవిత తన ఫోన్‌లో డేటాను డిలీజ్ చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.అలాగే, ఈడీ నోటీసులు ఇచ్చాక వాట్సాప్ డేటాను డిలీట్ చేశారు. డిజిటల్ ఆధారాలు లేకుండా ముందు జాగ్రత్తపడ్డారు. కవితా చాలా పలుకుబడి ఉన్న వ్యక్తి. ఆమెకు నోటీసు ఇచ్చిన వెంటనే అరుణ్ పిళ్లై తన వాంగ్మూలం ఉపసంహరించుకున్నారు. అరుణ్‌ను బెదిరించి వాంగ్మూలం ఉపసంహరించుకునేలా చేశారు. ఆమెకు బెయిల్ ఇస్తే సాక్షులకు ప్రభావితం చేయగలరు. సాక్ష్యాలను ధ్వంసం చేస్తారు.

## నేడు బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ..

### లక్ష మంది హాజరయ్యేలా ఏర్పాట్లు..

హైదరాబాద్ ,అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్.. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతుంది. ఈసారి రెండంకెల స్థానాల్లో విజయం సాధించి అధికారపక్షానికి షాక్ ఇవ్వాలని ప్రయత్నాలు చేస్తోంది.ఇప్పటికే కరీంనగర్ సభ ద్వారా ఎన్నికల శంఖారావం పూరించిన బీఆర్ఎస్..ఇవాళ ఉమ్మడి మెదక్ జిల్లా జోగిపేటలో మరో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేసింది.సభకు గులాబీ బాస్ కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఈ మేరకు బీఆర్ఎస్ శ్రేణులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాయి. మరోవైపు సభా స్థలిని ఇప్పటికే హరీష్ రావు, జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కూడా పరిశీలించారు. అలాగే?. సభకు సుమారు లక్ష మందిని సమీకరించేందుకు బీఆర్ఎస్ ప్లాన్ చేస్తోంది. పార్లమెంట్ ఎన్నికల శంఖారావంలో భాగంగా జహీరాబాద్, మెదక్ పార్లమెంట్లకు సంయుక్తంగా జోగిపేట సమీపంలో ఈ బహిరంగ సభ జరగనుంది.కేసీఆర్ హైదరాబాద్ నుంచి నేరుగా బహిరంగ సభ ప్రాంగణానికి చేరుకుంటారు. కాగా మెదక్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా మాజీ కలెక్టర్ వెంకట్రామిరెడ్డి, జహీరాబాద్ నుంచి గాలి అనిల్ కుమార్ పోటీలో ఉన్నారు. వీళ్ల తరుపున ఓట్లను అభ్యర్థించనున్నారు కేసీఆర్. అలాగే ఇటీవల బీఆర్ఎస్ నుంచి జంప్ అయ్యి బీజేపీ తరుపున జహీరాబాద్ నుంచి పోటీ చేస్తున్న బీబీపాటిల్‌ను కేసీఆర్ టార్గెట్ చేయనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఉమ్మడి మెదక్ జిల్లాలోని పలువురు కీలక నేతలు సైతం ఈ బహిరంగ సభకు హాజరవుతారు. మొత్తంగా? జహీరాబాద్ ఎంపీ సీటుపై ఫుల్ ఫోకస్ పెట్టారు గులాబీ బాస్. పార్టీ నుంచి జంపైన బీబీపాటిల్‌కు సరైన గుణపాఠం చెప్పాలన్న లక్ష్యంతో ఉన్నారు. మరి కేసీఆర్ వ్యూహాలు ఏమేర ఫలిస్తాయో తెలియాలంటే ఎన్నికలు పూర్తయ్యే వరకు వేచి చూడాల్సిందే.



## భద్రాద్రి రామయ్యకు ఎన్నికల కోడ్

### రామకల్యాణం ప్రత్యక్ష ప్రసారానికి ఇసి నో

భద్రాద్రి,ఏప్రిల్16: శ్రీ సీతారాముల కళ్యాణం.. కమనీయం. ప్రతీఏటా భద్రాచంలో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుంది. ఆ రామయ్య కళ్యాణాన్ని తిలకించేందుకు లక్షలాది మంది భక్తులు భద్రాద్రికి తరలివస్తుంటారు. ప్రత్యక్షంగా కళ్యాణాన్ని చూసేందుకు వీలుకాని భక్తులు.. లైవ్ టెలికాస్ట్ ద్వారా టీవీల్లో వీక్షించి తరిస్తుంటారు. కోట్లాది మంది భక్తులు టీవీల్లో శ్రీసీతారాముల కళ్యాణాన్ని చూస్తూ పరవశించిపోతుంటారు. అయితే ఈసారి మాత్రం భద్రాద్రి రాముడి కళ్యాణాన్ని టీవీలో చూసే అదృష్టం లేనట్టే కనిపిస్తోంది. అందుకు త్వరలో జరుగనున్న ఎన్నికలే కారణంగా తెలుస్తోంది. తెలంగాణలో మే 13న పార్లమెంట్ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉందని ప్రత్యక్ష ప్రసారంపై ఆంక్షలు విధించడంతో భక్తులు ఆగ్రమం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో భద్రాద్రి రాముడి కళ్యాణానికి ఎన్నికల కోడ్ ఎఫెక్ట్ పడింది. రామయ్య కళ్యాణం లైవ్ టెలికాస్ట్‌పై ఎన్నికల సంఘం ఆంక్షలు విధించింది. రాములోరి కళ్యాణ కార్యక్రమానికి లైవ్ టెలికాస్ట్‌కు అనుమతి ఇవ్వాలని ఈసీని దేవాదాయ శాఖ కోరింది. ఈ మేరకు ఎలక్షన్ కమిషన్‌కు దేవదాయ మంత్రి కొండా సురేఖ లేఖ రాశారు. అయితే ఎన్నికల కోడ్ అమలు ఉన్నందున లైవ్ టెలికాస్ట్‌కు అనుమతి ఇవ్వలేమని ఈసీ తేల్చిచెప్పేసింది. గత 40 ఏళ్లుగా ప్రతీ ఏటా లైవ్ టెలికాస్టు అవుతుందని ఈసీకి ప్రభుత్వం రిక్వెస్ట్ పెట్టింది. లైవ్ టెలికాస్ట్‌ను కోట్లాది మంది ప్రజలు చూస్తారని ఎన్నికల సంఘానికి దేవాదాయ శాఖ లేఖ రాసింది. ప్రతి ఏటా సీఎం చేతుల మీదుగా పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. అయితే మొదటి సారి ఎన్నికల ఎఫెక్ట్‌తో సీఎం వెళ్తారా?..

లేదా? అన్నదానిపై కూడా స్పష్టత రావాల్సి ఉంది. ఈసారి సీఎస్ చేతుల మీదుగా పట్టు వస్త్రాలు సమర్పించే అవకాశం ఉన్నట్లు సమాచారం. మరోవైపు భద్రాచలం రాముడి కళ్యాణానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి.

## యూపీఎస్సీ సివిల్స్ 2023 ఫలితాలు విడుదల..

### పాలమూరు అమ్మాయికి మూడో ర్యాంకు




యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్స్ 2023 ఫలితాలు విడుదలయ్యాయి. 1,016 మందిని యూపీఎస్సీ ఎంపిక చేసింది. పాలమూరు అమ్మాయి దోనూరి అనన్య రెడ్డికి మూడో ర్యాంకు వచ్చింది. ఆదిత్య శ్రీవాత్సవకు తొలి ర్యాంకు రాగా, రెండో ర్యాంకు అనిమేష్ ప్రదాన్, దోనూరి అనన్య రెడ్డికి మూడో ర్యాంకు వచ్చింది. నాలుగో ర్యాంకు పీకే సిద్ధార్థ్ రామ్ కుమార్, ఐదో ర్యాంకు రుహనీకి వచ్చింది.జనరల్ కేటగిరి కింద 347, ఈడబ్ల్యూఎస్ కింద 115, ఓబీసీ కింద 303, ఎస్సీ కేటగిరి కింద 165, ఎస్టీ కేటగిరి కింద 86 మందిని ఎంపిక చేశారు. 180 మంది ఐఏఎస్ పోస్టులకు, 37 మంది ఐఎఫ్ఎస్ పోస్టులకు, 200 మంది ఐపీఎస్ పోస్టులకు, 613 మంది సెంట్రల్ సర్వీసెస్ గ్రూప్ ఏ పోస్టులకు, 113 మంది గ్రూప్ బీ సర్వీసులకు ఎంపికయ్యారు.సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ నుంచి 16 మంది ఎంపికయ్యారు. మెరుగు కౌశిక్ 82, పెంకేసు ధీరజ్ రెడ్డి 173, భానుశ్రీ 198, హరిప్రసాద్ రాజు 475, కే శ్రీనివాసులు 526, కిరణ్ సాయింపు 568, మర్రిపాటి నాగభరత్ 580, ఐశ్వర్య నీలిశ్యామల 649, రాజ్ కుమార్ చౌహాన్ 703, ఆదా సందీప్ కుమార్ 830, జే రాహుల్ 873, హనిత వేములపాటి 887, కే శశికాంత్ 891, కెసారపు మీన 899, రావూరి సాయి అలేఖ్య 938, గోవద నవ్యశ్రీకి 995 ర్యాంకు వచ్చింది.

## రెండుకోట్ల ఉద్యోగాల మాట ఏమయ్యింది

### మేనిఫెస్టోలతో మభ్య పెడుతున్న బిజెపి
### మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్

హైదరాబాద్,ఏప్రిల్16:మ్యానిఫెస్టోలో చెప్పిందే చెబుతూ బీజేపీ ప్రజల్ని మభ్యపెడు తున్నదని, ఈ పదేళ్లలో బీజేపీ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. ప్రశ్నించే వాళ్లను అక్రమ కేసులు పెట్టి బెదిరిస్తున్నారని ఆరోపించారు. కుల, మత విద్వేషాలు రెచ్చగొట్టే పార్టీలను తెలంగాణలో బొందపెట్టాలన్నారు.18 సంవత్సరాలు దాటినా మహిళకు 2500 ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇంతవరకు ఆ హామీ గురించి మరిచిపోయిందన్నారు.

# సంపాదకీయం

బుధవారం 17-04-2024

## మితిమీరుతున్న ప్రలోభాలు...

ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం కోసం రాజకీయ పార్టీలు అనేక రకాలుగా ప్రయత్నిస్తుంటాయి. వాటిని అడ్డుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కూడా అదే స్థాయిలో ప్రయత్నాలు సాగిస్తూ ఉంటుంది. ఓటర్లకు నేరుగా నగదు పంపిణీ నుంచి మొదలుపెట్టి మద్యం, మాదక ద్రవ్యాలు, బంగారం, వెండి వంటి విలువైన లోహాలు, ఖరీదైన బహుమతుల రూపంలో ప్రలోభాలకు గురి చేసే అవకాశం ఉంటుంది. దీన్ని అరికట్టేందుకు ఈసీ ప్రతి రాష్ట్రంలో జనరల్ అబ్జర్వర్లతో పాటు పోలీస్ అబ్జర్వర్లను పెట్టి, ప్రభుత్వ యంత్రాంగంతో ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రతిరోజూ దేశంలో అనేక ప్రాంతాల్లో పెద్ద మొత్తంలో నగదు, మద్యం, మాదక ద్రవ్యాల రూపంలో రికవరీ జరుగుతోంది. మార్చి 1 నుంచి ఇప్పటి వరకు లెక్కేస్తే మొత్తం రూ. 4,650 కోట్ల విలువైన రికవరీ చేసినట్టు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. అంటే సగటున రోజుకు రూ. 100 కోట్ల మేర రికవరీ జరుగుతోంది. పార్లమెంట్‌కు జరిగిన మొట్టమొదటి ఎన్నికల నుంచి ఇప్పటి వరకు జరిగిన అన్ని అన్నికల్లో ఇది అత్యధిక మొత్తంగా రికార్డుల్లోకి ఎక్కింది. ఇందులో నగదు రూపంలో రూ. 395.39 కోట్లు స్వాధీనం చేసుకోగా, బంగారం ? ఇతర విలువైన లోహాల రూపంలో రూ. 562.10 కోట్లు రికవరీ చేసినట్టు ఈసీ వెల్లడించింది. అలాగే మద్యం రూపంలో రూ. 489.31 కోట్లు విలువచేసే 3.58 కోట్ల లీటర్లు స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించింది. గంజాయి నుంచి మొదలుపెట్టి కొకైన్ వరకు వివిధ రూపాల్లో ఉన్న మాదకద్రవ్యాలను కూడా ఈసీ అధికారులు భారీ మొత్తంలో స్వాధీనం చేసుకున్నారు. మొత్తం జరిగిన రికవరీల్లో రూ. 2,068.85 కోట్లు విలువ చేసే డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నట్టు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. అంటే.. రికవరీల్లో సింహభాగం (45% ) వాటా మాదకద్రవ్యాలదే అని అర్థమవుతోంది. ఇక టీవీలు, ఫ్రిడ్జిలు, మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ గృహోపకరణాలు, బహుమతుల రూపంలో రూ. 1,142.49 కోట్ల మేర స్వాధీనం చేసుకున్నామని వివరించింది.దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు వివిధ రూపాల్లో ఈసీ స్వాధీనం చేసుకున్న మొత్తం రూ. 4,658 కోట్లలో అత్యధికంగా రాజస్థాన్ నుంచి రూ. 778.52 కోట్లు స్వాధీనం చేసుకోగా, ఆ తర్వాతి స్థానంలో రూ. 605 కోట్లతో గుజరాత్ ద్వితీయ స్థానంలో నిలిచింది. తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణ నుంచి రూ. 121.84 కోట్ల మేర రికవరీ చేసుకోగా, ఆంధ్రప్రదేశ్ నుంచి రూ. 125.97 కోట్లు స్వాధీనం చేసుకున్నట్టు ఈసీ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఎన్నికల అక్రమాలు, అవకతవకల్లో అత్యల్పంగా లద్దాక్, లక్షద్వీప్ ప్రాంతాలు నిలిచాయి. 2019 సార్వత్రిక ఎన్నికల్లో మొత్తం కలిపి ఈసీ స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ రూ. 3,475 కాగా, ఆ రికార్డును ఈసీ ఇప్పటికే అధిగమించి దూసుకెళ్తోంది. జూన్ 1తో ముగియనున్న 7 విడతల ఎన్నికల నాటికి ఈసీ ఇంకా ఎంత మొత్తంలో రికవరీ చేసుకుంటుంది అన్నది ఊహకే అందడం లేదు. సమగ్ర ప్రణాళిక, సంయుక్త కార్యాచరణ, దర్యాప్తు సంస్థలు, భద్రతా బలగాల మధ్య సమన్వయంతో పాటు పౌరుల సహకారంతోనే ఇంత పెద్ద మొత్తంలో స్వాధీనం చేసుకోగల్గుతున్నామని ఈసీ ఒక ప్రకటనలో పేర్కొంది.కేంద్ర ఎన్నికల సంఘం రూపొందించిన ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ దేశవ్యాప్తంగా తనిఖీలు, రికవరీల్లో కీలక పాత్ర పోషిస్తోంది. తద్వారా సమన్వయంతో ఎన్నికల అధికారులు, బృందాలు పనిచేయగల్గుతున్నాయి. ఈ సిస్టం పరిధిలో 6,398 వేర్వేరు విభాగాలకు చెందిన జిల్లా నోడల్ అధికారులు, 734 మంది రాష్ట్ర నోడల్ అధికారులు, 59,000 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు ఉన్నాయి. ఈ సిస్టమ్‌ను ఉపయోగించడంపై నోడల్ ఆఫీసర్లకు ముందస్తుగా ఈసీ శిక్షణ ఇచ్చింది. దీన్ని 2023 నుంచే అమల్లోకి తీసుకురాగా.. ఆ ఏడాది జరిగిన వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో రూ. 2014.26 కోట్ల మేర సొమ్ము, మద్యం తదితరాలను స్వాధీనం చేసుకోగలిగింది. ఈ క్రమంలో నగదు, బంగారం వంటి విలువైన లోహాల అక్రమ రవాణాపై కేంద్ర దర్యాప్తు బృందాలు ఇన్‌కం ట్యాక్స్, రాష్ట్ర పోలీసులు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్, పోస్టల్ శాఖ, సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ వంటి సంస్థలు పనిచేస్తుండగా, మద్యం అక్రమ రవాణాపై రాష్ట్ర పోలీసులు, ఆయా రాష్ట్రాల ఎక్సైజ్ విభాగం అధికారులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ వంటి సంస్థలు పనిచేస్తున్నాయి. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు రాష్ట్ర పోలీసులతో పాటు నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరో, డైరక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ వంటి సంస్థలు పనిచేస్తున్నాయి. ఇలా అనేక దర్యాప్తు సంస్థలు, భద్రతా బలగాలను ఎన్నికల విధుల్లో వినియోగిస్తూ ఓటర్లను ప్రభావితం చేసే ఏ అంశాన్నీ వదిలిపెట్టకుండా కఠినంగా నిఘా అమలు చేస్తున్నట్టు ఈసీ వెల్లడించింది. ఎన్నికల కోడ్ అమల్లోకి రాకముందు నుంచీ ఈ రికవరీలు జరుగుతుండగా.. ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి నెలల్లో రూ. 12,000 కోట్లు విలువైన నగదు, మద్యం, మాదక ద్రవ్యాలు, బంగారం, బహుమతులను స్వాధీనం చేసుకున్నట్టు ఈసీ తెలిపింది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన మొబైల్ యాప్ సీ-విజిల్ ఇందులో కీలకపాత్ర పోషించింది. ప్రజల భాగస్వామ్యంతో 3,262 ఫిర్యాదులతో నగదు, మద్యం, ఉచిత బహుమతులను స్వాధీనం చేసుకున్నట్టు ఈసీ వివరించింది.. ప్రలోభాలకు ఆస్కారం లేకుండా ఎన్నికలు నిర్వహించడానికే తాము అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని, ఈ క్రమంలో కఠినంగా తనిఖీలు జరుగుతున్నాయని వెల్లడించారు. విధినిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తున్న ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు సహా ఎన్నికల అధికారులపై చర్యలు తీసుకోడానికి ఈసీ ఏమాత్రం వెనుకాడడం లేదు. తమిళనాడులోని నీలగిరి ప్రాంతంలో ఓ ప్రముఖ నేత కాన్వాయ్‌ను తనిఖీ చేసే విషయంలో అలసత్వం ప్రదర్శించినందుకు ఫ్లైయింగ్ స్క్వాడ్‌పై ఈసీ వేటు వేసింది. ఒక రాష్ట్రంలో సీఎం కాన్వాయ్, మరో రాష్ట్రంలో డిప్యూటీ సీఎం కాన్వాయ్‌ను తనిఖీ చేయకుండా వదిలేసిన అధికారులపై కూడా చర్యలు తీసుకున్నట్టు పేర్కొంది. అంతేకాదు, ఎన్నికల ప్రచారంలో రాజకీయ నాయకులకు సహకరించిన అధికారులపై కూడా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపింది. అలా ఇప్పటి వరకు 106 మంది ప్రభుత్వ ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు వేసినట్టు వెల్లడించింది.

# విశాఖలో కడప సంస్కృతి

విశాఖపట్టణం, ఏప్రిల్ 16, 2014 ఎన్నికలు గుర్తున్నాయి కదూ. ఆ ఎన్నికల్లో వైయస్ విజయమ్మ విశాఖ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేశారు. వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన ఆమె.. బిజెపి అభ్యర్థి కంభంపాటి హరిబాబు చేతిలో ఓడిపోయారు. ఆ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా 63 స్థానాల్లో వైసీపీ విజయం సాధించింది. అయితే రాష్ట్రంలో ఓడిపోయాం అనేదానికంటే.. విశాఖలో విజయమ్మ ఓటమిని వైసీపీ శ్రేణులు జీర్ణించుకోలేకపోయాయి.అయితే ఆ ఎన్నికల్లో విజయమ్మ ఓటమికి అనేక అంశాలు పనిచేశాయి. ముఖ్యంగా కడప సంస్కృతి అన్న నినాదం ప్రజల్లోకి బలంగా వెళ్ళింది.విశాఖ ఎంపీ స్థానం నుంచి ఎక్కువసార్లు కమ్మ సామాజిక వర్గం వారే ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చారు. సుదీర్ఘకాలం గీతం కాలేజీల అధినేత ఎం వివిఎస్ సత్యనారాయణ, కంభంపాటి హరిబాబు, పురందేశ్వరి, ప్రస్తుత సిట్టింగ్ ఎంపీ ఎంవీబీ సత్యనారాయణ.. వీరంతా కమ్మ సామాజిక వర్గం వారే. గత ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు భరత్. ఈ ఎన్నికల్లో కూడా మరోసారి పోటీ చేస్తున్నారు. ఈయన కూడా కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారే. అటు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన సుబ్బిరామిరెడ్డి, నేదురుమల్లి జనార్దన్ రెడ్డి ఎంపీలుగా ఎన్నికయ్యారు. అదే ఆలోచనతో జగన్ తన తల్లి విజయమ్మను విశాఖ పార్లమెంట్ స్థానానికి నిలబెట్టారు. కానీ ఆమెపై జరిగిన విష ప్రచారంతో ఓడిపోయారు.కడప అంటేనే ఫ్యాక్షన్ సంస్కృతి ఉంటుందన్నది మిగతా ప్రాంతాల్లో ఒక అపవాదు. 2014 ఎన్నికల్లో విజయమ్మ పోటీ చేసే సమయంలో కడప ఫ్యాక్షనిజం విశాఖ రాబోతుందని టిడిపి తో పాటు అనుకూల మీడియా పెద్ద ఎత్తున ప్రచారం చేసింది. ఇది ప్రజల్లోకి బలంగా వెళ్ళింది. విజయమ్మ ఓటమికి కారణమైంది. గత ఎన్నికల్లో కూడా రాష్ట్రవ్యాప్తంగా జగన్ ప్రభంజనం వీచినా.. విశాఖ నగర ప్రజలు మాత్రం వైసీపీని తిరస్కరించారు. జగన్ విశాఖ రాజధానిని ప్రకటించిన అక్కడ ప్రజలు పెద్దగా స్వాగతించలేదు. దీనికి ముమ్మాటికీ కడప సంస్కృతి అన్న నినాదం ప్రజల్లోకి వెళ్లడమే కారణం.అయితే కడప సంస్కృతి అన్న నినాదం తెరపైకి తెచ్చే ఛాన్స్ వైసీపీకి వచ్చినా..

వినియోగించుకోవడం లేదు. ప్రస్తుతం అనకాపల్లి పార్లమెంట్ స్థానం నుంచి బిజెపి అభ్యర్థిగా సీఎం రమేష్ పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. పొత్తులో భాగంగా ఈ సీటు బిజెపికి కేటాయించగా.. ఆ పార్టీ సీఎం రమేష్ పేరును ఖరారు చేసింది. సీఎం రమేష్ సొంత జిల్లా కడప. గతంలో విజయమ్మ పై చేసిన ప్రచారం.. సీఎం రమేష్ పై కూడా చేయవచ్చు. కానీ ఇప్పటికే విశాఖ రాజధాని అంశం, ఉత్తరాంధ్ర సమన్వయకర్తగా వైవి సుబ్బారెడ్డి ఉండడం, విశాఖలో రాయలసీమ నేతల ప్రాబల్యం పెరగడం వంటి కారణాలతో వైసిపి వెనక్కి తగ్గుతోంది. సీఎం రమేష్ పై కడప సంస్కృతి అన్న ముద్రవేస్తే.. తిరిగి అది వైసీపీకి ఇబ్బంది పెడుతుందని వారికి తెలుసు. అందుకే సీఎం రమేష్ విషయంలో కలుగచేసుకోవడం లేదు.


# రంగంలోకి భార్యలు

విజయవాడ, ఏప్రిల్ 16, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు పార్లమెంట్ ఎన్నికలతో కలిపి నాలుగో దశలో పోలింగ్ జరగనుంది. దీనికి సంబంధించిన ఎన్నికల నోటిఫికేషన్ ఈ నెల 18 రానుంది. ఈ క్రమంలో రాష్ట్రంలోని అన్ని కీలక పార్టీలు తమ ప్రచారాన్ని మొదలు పెట్టాయి. దాదాపు అభ్యర్థుల ప్రకటన పూర్తి కావడంతో నాయకుల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ముఖ్యంగా వైసీపీ, టీడీపీ నేతల మధ్య మరో స్థాయి యుద్ధమే నడుస్తుంది. కాగా ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కీలక నేతలను గెలిపించుకునేందుకు వారి భార్యలు రంగంలోకి దిగారు. ఎప్పుడు పార్టీ కార్యక్రమంలో పాల్గొనని వారు కూడా ఈ సారి ప్రత్యక్ష్యంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. వారిలో సీఎం జగన్ ను పులివెందులలో గెలిపించేందుకు వైఎస్ భారతి గడప గడపకు ప్రచారం చేస్తున్నారు.అలాగే టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడిని కుప్పంలో మరోసారి భారీ మెజార్టీతో గెలిపించేందుకు బాబు భార్య భువనేశ్వరి ప్రత్యక్ష ప్రచారంలో పాల్గొంటున్నారు. అలాగే.. ఈ సారి నారా లోకే ను మంగళగిరి నుంచి ఎలాగైనా గెలిపించాలనే తపనతో ఉన్న నారా బ్రాహ్మణి కూడా మంగళగిరిలో పర్యటిస్తూ.. ప్రచారం చేస్తున్నారు. వీరితో పాటుగా హిందూపురంలో బాలయ్యను గెలిపించేందుకు ఆయన భార్య వసుంధర కూడా తన వంతు సహకారం అందిస్తున్నారు. పైన తెలిపిన నలుగురు రాష్ట్ర రాజకీయాల్లో కీలక నేతలు కావడంతో వారు తమ నియోజకవర్గాలతో పాటు ఇతర నియోజకవర్గాల్లో కూడా ప్రచారంలో పాల్గొంటారు. ఆ సమయంలో వారి సతీమణులు ప్రచారంలో పాల్గొంటు కార్యకర్తల్లో జోష్ నింపుతున్నారు.

# ఆ రెండు చోట్ల టిడిపి అభ్యర్థులను మార్చుతారా?

శ్రీకాకుళం, ఏప్రిల్ 16, చంద్రబాబు మంచి దూకుడు మీద ఉన్నారు. ఏడుపదుల వయసులో కూడా ఉత్సాహంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. క్షణం తీరిక లేకుండా గడుపుతున్నారు. ప్రజాగళం పేరిట ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. అటు భాగస్వామ్య పక్షాల నేతలతో కలిసి భారీ బహిరంగ సభలకు హాజరవుతున్నారు. శ్రీకాకుళం జిల్లాలో పర్యటించనున్నారు. పలాసలో జరిగే ప్రజా గళం బహిరంగ సభలో చంద్రబాబు పాల్గొనున్నారు. అయితే శ్రీకాకుళం జిల్లాలో రెండు సీట్ల విషయంలో నెలకొన్న సందిగ్ధతకు తెరదించనున్నట్లు తెలుస్తోంది. పొత్తులో భాగంగా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం వర్గాన్ని బిజెపికి కేటాయించారు. పాలకొండను జనసేనకు ఇచ్చారు. అయితే ఆ రెండు చోట్ల ఇబ్బంది లేకున్నా.. శ్రీకాకుళం, పాతపట్నం అసెంబ్లీ సీట్లలో కొత్త అభ్యర్థులను ప్రకటించారు. అక్కడ ఇన్చార్జిలను కాదని కొత్త నేతలను బరిలో దించడంతో ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఇన్చార్జులు ఎదురు తిరుగుతున్నారు. దీంతో అక్కడ అభ్యర్థులను మార్చుతారన్న ప్రచారం సాగుతోంది.ఈనెల 18 నుంచి నామినేషన్ల పర్వం ప్రారంభం కానుంది. దానికి రెండు రోజుల వ్యవధి మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో శ్రీకాకుళం జిల్లాకు వస్తున్న చంద్రబాబు.. పార్టీ శ్రేణులతో సమావేశం కావాలని నిర్ణయం తీసుకున్నారు. పలాసలో ప్రజా గళం పూర్తయిన తర్వాత.. రాత్రికి ఇక్కడే బస చేయనున్నారు. జిల్లా పార్టీ శ్రేణులతో సమావేశం అవుతున్నారు. ఒకవేళ ఆ రెండు స్థానాలకు అభ్యర్థులను మార్చుతామనుకుంటే మాత్రం ఆరోజు ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ఇప్పుడు ప్రకటించిన అభ్యర్థులను కొనసాగించాలనుకుంటే.. అసంతృప్తులను సముదాయించే అవకాశాలు కనిపిస్తున్నాయి.శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గంలో మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ కుటుంబం సుదీర్ఘకాలం టిడిపిలోనే కొనసాగుతూ వస్తోంది. అప్పల సూర్యనారాయణ, ఆయన భార్య లక్ష్మీదేవి ఇప్పటివరకు టిడిపి అభ్యర్థులుగా పోటీ చేస్తూ వచ్చారు. ఈ ఎన్నికల్లో కూడా ఆ కుటుంబానికి టికెట్ అని అంతా భావించారు. కానీ అనూహ్యంగా గొండు శంకర్ అనే యువకుడికి టికెట్ ఇచ్చారు. దీంతో గుండ కుటుంబం నుంచి మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవి ఎమ్మెల్యే అభ్యర్థిగాను, మాజీ మంత్రి అప్పల సూర్యనారాయణ ఎంపీ అభ్యర్థిగాను ఇండిపెండెంట్ గా పోటీ చేస్తారని ప్రచారం సాగుతోంది. అయితే ఈ విషయంలో హై కమాండ్ దూత వచ్చి వారితో చర్చలు జరిపారు. మెజారిటీ టిడిపి క్యాడర్ వారి వెంటే ఉండడంతో.. ఇక్కడ అభ్యర్థిని మార్చే అవకాశం ఉన్నట్లు టిడిపిలో ప్రచారం జరుగుతోంది.మరోవైపు పాతపట్నంలో మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ మూర్తిని కాదని.. మామిడి గోవిందరావు అనే కొత్త అభ్యర్థికి టికెట్ ఇచ్చారు. అయితే గత నాలుగు దశాబ్దాలుగా కలమట కుటుంబం ఇక్కడ సేవలందిస్తోంది. సుదీర్ఘకాలం టిడిపిలోనే కొనసాగుతోంది. వెంకటరమణమూర్తి తండ్రి కలమట మోహన్ రావు ఐదుసార్లు పాతపట్నం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అయితే వెంకటరమణమూర్తికి కాదని మామిడి గోవిందరావుకు టికెట్ ఇచ్చినా.. మెజారిటీ క్యాడర్ మాత్రం కలమట వెంటే ఉంది. ఈ విషయం టిడిపి హై కమాండ్ సైతం గుర్తించింది. ఈ నేపథ్యంలోనే జిల్లాకు చంద్రబాబు వస్తుండడంతో.. ఈ రెండు సీట్లలో అభ్యర్థుల మార్పు ఉంటుందన్న ప్రచారం సాగుతోంది. అయితే చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి. ఏపీలో ప్రచార పర్వాన్ని కొత్త పుంతలు తొక్కించాలని కూటమి పక్షాలు నిర్ణయించాయి. 2014 ఎన్నికల్లో తిరుపతి నుంచి విశాఖ వరకు వరుసగా భారీ బహిరంగ సభల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. చంద్రబాబుతో పాటు పవన్ వేదికలు పంచుకున్నారు. అప్పట్లో ఎన్డీఏకు ఒక ఊపు రావడానికి ఈ సభలు దోహదపడ్డాయి. అయితే ఈ ఎన్నికల్లో బిజెపితో పొత్తు పెట్టుకోవడం ద్వారా అదే ఊపు తేవాలని చంద్రబాబు భావించారు. కానీ చిలకలూరిపేట సభ తర్వాత ప్రధాని మోదీ కనిపించలేదు. బిజెపి అగ్ర నాయకత్వం కూడా ఏపీ పై దృష్టి పెట్టలేదు. అయితే దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు జరుగుతుండడంతో.. మొదటి మూడు విడతల్లో పోలింగ్ జరిగే రాష్ట్రాలపైనే బిజెపి అగ్ర నేతలు ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. ఇప్పుడు నాలుగో విడత పోలింగ్ జరగనున్న తెలుగు రాష్ట్రాలపై దృష్టి పెట్టనున్నట్లు సమాచారం. ఓ పది రోజులపాటు భారీ బహిరంగ సభలతో ఎలక్షన్ ఫీవర్ తెప్పించి.. ఎన్డీఏకు ఒక ఊపు తేవాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ఈ 15 రోజులపాటు ఎవరికి వారే ప్రచారం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. మధ్యలో మాత్రం ఉమ్మడి ప్రచార సభలు ఏర్పాటు చేసుకోవాలని భావిస్తున్నారు. మే 1 నుంచి 11 వరకు మాత్రం ఉమ్మడి ప్రచార సభలతో హోరెత్తించాలని చూస్తున్నారు. ఈ విషయంలో స్పష్టమైన ప్రణాళిక రూపొందించుకోనున్నారు. ప్రస్తుతం చంద్రబాబు ప్రజాగళం యాత్ర చేపడుతున్నారు. రోజుకు మూడు నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారు. అటు పవన్ సైతంజనసేన పార్టీ చేస్తున్న నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రకారం చేస్తున్నారు.మధ్యలో చంద్రబాబుతో పాటు వేదికలు పంచుకుంటున్నారు. వీరితో పురందేశ్వరి జత కలుస్తున్నారు. గత కొద్దిరోజులుగా ఉభయగోదావరి జిల్లాలో జరుగుతున్న ఉమ్మడి ప్రచార సభలకు ప్రజాస్పందన వస్తోంది. అందుకే దానిని కొనసాగించాలని డిసైడ్ అయ్యారు.మే 13న పోలింగ్ జరగనుంది. 11తో ప్రచారం ముగియనుంది. ఈ నేపథ్యంలో మే రెండు నుంచి మూడు పార్టీలు ఉమ్మడిగానే సభలు, సమావేశాలు, రోడ్ షోలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ విషయంలో ఎలాంటి మార్పు ఉండబోదని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా వంటి వారి సభలకు మూడు పార్టీల నాయకులు హాజరుకావాలని నిర్ణయించారు. తద్వారా ఎన్డీఏకు ఒక ఊపు తేవాలని వ్యూహరచన చేస్తున్నారు. పది రోజులు పాటు ఉమ్మడి ప్రచారం అత్యంత కీలకంగా భావిస్తున్నారు. ఎన్నికల స్ట్రాటజీని మార్చేది ఆ పది రోజులే నన్న నిర్ణయానికి వచ్చారు. అటు క్షేత్రస్థాయిలో పర్యటనలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నారు. ఎండల తీవ్రత అధికంగా ఉండడం వల్ల ఉదయం పూట ఆన్లైన్, మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఉమ్మడి ప్రచారం చేసుకునేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. మొత్తానికైతే మేలో ఆ పది రోజులు కీలకంగా భావిస్తున్నారు.

# వైసీపీలో సడలుతున్న ధీమా



విజయవాడ, ఏప్రిల్ 16, వైసీపీలో ధీమా సడలుతోందా? ఆ పార్టీ శ్రేణుల్లో భయం వ్యక్తం అవుతోందా? గెలుపు పై అపనమ్మకం ఉందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. 2019 ఎన్నికల్లో వైసిపి గ్రాండ్ విక్టరీ కొట్టింది. 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను.. ఆ పార్టీ 151చోట్ల గెలుపొందింది. దేశంలోనే ఏ పార్టీ అంతలా విజయం నమోదు చేయలేదు. అందుకే ఈసారి జగన్ వై నాట్ 175 అన్న స్లోగన్ ను ముందుగానే ఇచ్చారు. అటు పార్టీ శ్రేణులు సైతం పెద్ద సౌండ్ చేశాయి. కానీ అది అంత సులువు అయ్యే పని కాదని సంకేతాలు వస్తున్నాయి. ఇప్పుడు ఉన్న 151 స్థానాలు కష్టమేనన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.వాస్తవానికి ఏపీలో సంపూర్ణ విజయానికి జగన్ ఏనాడో శ్రీకారం చుట్టారు. 175 నియోజకవర్గాలకు గాను.. 175 చోట్ల గెలవాలని స్ట్రాంగ్ గా డిసైడ్ అయ్యారు. చివరికి కుప్పంలో చంద్రబాబును, మంగళగిరిలో లోకేష్ ను, హిందూపురంలో బాలకృష్ణను, పవన్ ఎక్కడి నుంచి పోటీ చేస్తే అక్కడ ఓడించేలా భారీ ప్లాన్ రూపొందించారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలతో ఎప్పటికప్పుడు వర్క్ షాపులు నిర్వహించారు. సీరియస్ వార్నింగ్ లు ఇచ్చారు. గడపగడపకు వెళ్లాలని ఆదేశాలు ఇచ్చారు. కానీ క్షేత్రస్థాయిలో వైసిపి నేతలకు పరిస్థితి తెలుసు. అందుకే అధినేత 175 అన్న నినాదాన్ని పెద్దగా పట్టించుకోలేదు. 100 స్థానాలు వరకు గ్యారెంటీ అన్న ధీమా వ్యక్తం చేస్తూ వచ్చారు. ఇప్పుడు ఎన్నికలు సమీపించడంతో 90 సీట్లు గెలిస్తే చాలు అన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. అయితే ఈ ధీమా సడలడానికి, ఓటమి భయానికి అనేక కారణాలు ఉన్నాయి. ఎప్పుడైతే పదవీకాలం ఉన్నా.. పెద్ద ఎత్తున ఎమ్మెల్సీలు టిడిపిలో చేరిపోయారు. టిక్కెట్లు వద్దనుకుని మరి ఎంపీలు పరారయ్యారు. ఈ ఒక్క కారణంతోనే వైసీపీ శ్రేణులు ఎక్కువగా భయపడుతున్నారు. పార్టీకి గెలిచే ఛాన్స్ ఉంటే వీరందరూ ఎందుకు బయటకు వెళ్తారన్నదేవారి అనుమానానికి కారణం.తెలంగాణ ఉదంతామే ఒక ఉదాహరణ. అసలు ఎన్నికల వరకు కాంగ్రెస్ పార్టీ గేమ్ లో లేదు. కెసిఆర్ పార్టీకి తిరుగు లేదని భావించారు. కానీ రేసులో వెనుకబడిన కాంగ్రెస్ పార్టీ ఉవ్వెత్తున ఎగసి పడింది. తిరుగు లేదనుకున్న కేసీఆర్ పార్టీ చతికిల పడింది. ఇప్పుడు ఏపీలో కూడా ఆ పరిస్థితి రిపీట్ అవుతుందని అంచనాలు ఉన్నాయి. ఎప్పుడైతే టిడిపి కూటమి కట్టిందో, ఆ కూటమిలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి చేరిందో.. అప్పటినుంచి ఒక రకమైన ఆందోళన అధికార పార్టీలో కనిపిస్తోంది. మరోవైపు ఎన్నికలకు భారీగా సమయం విపక్షాలకు చిక్కడంతో.. కూటమిలో అసంతృప్త స్వరాలు సర్దుకుంటున్నాయి. కూటమి పట్ల పాజిటివ్ టాక్ ప్రారంభమైంది. రాజకీయంగా వైసిపికి చావు దెబ్బ తగలబోతోందన్న సంకేతం అందుతోంది. మరోవైపు ఈ గులకరాయి దాడి, సొంత కుటుంబం నుంచి వ్యతిరేకత, విపక్షాలు బలపడడం తదితర కారణాలతో వైసిపి శ్రేణుల్లో ఒక రకమైన అలజడి నెలకొంది. అదే గెలుపు పై ధీమా సడలడానికి కారణమవుతోంది.

# విశాఖలో నీటి సమస్య...

విశాఖపట్టణం, ఏప్రిల్ 16, వేసవి వచ్చిందంటే దేశంలోని చాలా ప్రాంతాల్లో తాగు నీటి సమస్య తలెత్తుతుంది. ట్యాంకర్లతో నీటిని కొనుగోలు చేయాల్సిన పరిస్థితి. ఇక ఈ ఏడాది వేసవి పూర్తిగా ప్రారంభం కావడాని కంటే ముందే నీటి సమస్య తలెత్తింది. మన పొరుగు రాష్ట్రం కర్ణాటకలో అయితే రోజు వారి అవసరాలు తీర్చుకునేందుకు నీరు దొరక్క అల్లాడిపోతున్నారు. స్నానం చేయడానికి కూడా లిమిట్ విధించారంటే సమస్య తీవ్రత అర్థం చేసుకోవచ్చు. నీటి ఎద్దడి కారణంగా చాలా కంపెనీలు వర్క్ ఫ్రమ్ హోం ఇచ్చాయి.ఈ ఏడాదే ఈ సమస్య తలెత్తలేదు. ప్రతి ఏటా వేసవిలో బెంగళూరులో ఇదే పరిస్థితి. అయినా సరే ప్రభుత్వాలు మాత్రం మారడం లేదు.. ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం లేదు. ఈ విషయంలో.. బెంగళూరుకి ఆదర్శంగా నిలుస్తోంది మన వైజాగ్. గత ఐదేళ్లుగా వైజాగ్ లో ఇప్పటి వరకు నీటి సమస్య తలెత్తలేదు. అందుకు కారణాలు ఏంటి.. ఇక్కడి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుంది అంటే..1901, డిసెంబర్ 18న తొలిసారి విశాఖపట్నంలో వీధి కుళాయిలు ఏర్పాటు చేశారు. ఇండ్లలో ఏర్పాటు చేయలేదు. కేవలం వీధి కుళాయిలు మాత్రమే. అప్పుడు ధనవంతులు, ఉద్యోగులు ఇళ్లకి కావడీల ద్వారా నీటిని మోసేవారు ఉండేవారు. వీధి కొళాయిల వల్ల వారికి ఉపాధి దూరమైంది. నేడు విశాఖ మహానగరంగా ఎదిగింది. ప్రస్తుతం విశాఖ జనాభా సుమారు 22 లక్షలు. ఇప్పుడు వైజాగ్ కు ప్రతి రోజు 80 గ్యాలన్ల నీరు అవసరం. దీనిలో 15 మిలియన్ గ్యాలన్ల నీరు పరిశ్రమలకు కేటాయిస్తారు.విశాఖకు అవసరమైన నీరు ప్రధానంగా ఏడు మార్గాల ద్వారా వస్తుంది. అవి ఏలేరు, రైవాడ, తాటిపూడి, గంభీరం, గోస్తని, ముడసర్లోవ, మేఘాద్రిగెడ్డ రిజర్వాయర్ల ద్వారా వైజాగ్ కు నీరు వస్తుంది. వీటిలో ప్రధానం ఏలేరు రిజర్వాయర్ నుంచే విశాఖకు అవసరమైన నీటిలో 60 శాతం వరకు వస్తుంది. ఇవి కాక నూతులు, బోర్ల ద్వారా 5.45 మిలియన్ల గ్యాలన్ల నీరు విశాఖకు వస్తుంది. ఇలా వచ్చిన నీటిని 11 ట్రీట్మెంట్ ప్లాంట్ల ద్వారా శుద్ధి చేస్తారు.భవిష్యత్తు అవసరాల కోసం 125 మిలియన్ గ్యాలన్ల నీటిని ఏలేరు నుంచి తరలించడం కోసం పైప లైన్ ఏర్పాటు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నివేదికల ప్రకారం ప్రతి మనిషికి రోజుకు 135 లీటర్ల నీరు సరఫరా చేయాల్సి ఉండగా.. విశాఖలో రోజుకు 110-115 లీటర్ల నీటిని సరఫరా చేయగల్గుతున్నట్లు జీవీఎంసీ అధికారులు తెలిపారు. విశాఖలో రోజు సగటున 45-60 నిమిషాల పాటు నీటిని సరఫరా చేస్తారు.వేసవిలో రిజర్వాయర్లతో పాటుగా నగర నీటి అవసరాలను తీర్చడం కోసం 8,400 బోర్లు కూడా ఉన్నాయి. ఏటా వేసవి మొదలయ్యేసరికి.. జూలై వరకు అవసరమయ్యే నీటిని నిలవ చేస్తామని.. గత ఐదేళ్లుగా ఇలానే చేస్తున్నామని.. అందుకే వేసవిలో విశాఖలో నీటి సమస్య రాలేదని జీవీఎంసీ అధికారులు చెబుతున్నారు. ఇప్పటికైనా బెంగళూరు అధికారులు మేల్కొని.. వచ్చే ఏడాది అయినా.. వైజాగ్ లో తీసుకుంటున్నట్లుగా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

# నెల్లూరులో బావ, మరదళ్ల పోటీ

నెల్లూరు, ఏప్రిల్ 16, జీడీ నెల్లూరు నియోజకవర్గంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నారాయణ స్వామిని చిత్తూరు ఎంపీగా వైసీపీ ప్రకటించడంతో కొంత అసంతృప్తి వ్యక్తం కావడంతో తన నిర్ణయాన్ని మార్చుకుంది. ఈ క్రమంలో నారాయణ స్వామి ఎన్నికల నుంచి తప్పుకుని తన కుమార్తె కృపా లక్ష్మికి సీటు కోసం ప్రయత్నాలు చేసి సఫలమయ్యారు. దీంతో వైసీపీ అధిష్టానం ఆమెను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారు. గత 10 సంవత్సరాలుగా నారాయణ స్వామి నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆయన ఏం మాట్లాడిన దానిపై చర్చ జరిగేది. అలాంటి వ్యక్తి ఈసారి పోటీ నుంచి తప్పుకుని తన కుమార్తె విజయం కోసం కృషి చేస్తున్నారు. అభ్యర్థి ప్రకటన అనంతరం పార్టీ వర్గాలలో అసంతృప్తి వ్యక్తం కావడంతో తన అనుచరులతో, పార్టీ సీనియర్ నాయకులతో సమావేశం నిర్వహించారు. పార్టీ కేడర్ తన కుమార్తె కృపా లక్ష్మికి సహకరించాలని, ఇకపై నాన్న, అన్న, తమ్ముడు, అంతా వీళ్ళే... నా కుమార్తె గెలుపించే బాధ్యత మీదే.. ఎప్పుడు బయటకు రాని నా కూతురు ప్రజల కోసం వచ్చింది అంటూ విలపించారు. దీంతో తన మద్దతుదారులు శాంతించి ఆమెకు సపోర్ట్ చేస్తున్నారు. గత రెండు ఎన్నికల్లో నారాయణ స్వామి గెలుపు కోసం పని చేసిన విజయానంద రెడ్డిని సైతం చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా వైసీపీ ప్రకటించింది.డిప్యూటీ సీఎం నారాయణ స్వామికి స్వయానా చెల్లెలు కొడుకు రమేష్ బాబు ఈసారి ఆయనకు వ్యతిరేకంగా పని చేయనున్నారు.

# ధర్మవరంలో సత్యకుమార్ కు తప్పని పోటీ

అనంతపురం, ఏప్రిల్ 16, ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ రాష్ట్రంలో పొలిటికల్ హీట్ నెలకొంది. రాజకీయ పార్టీల నేతలు గెలుపే లక్ష్యంగా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. పొత్తులో భాగంగా ఈసారి ఎన్డీయే కూటమి తరపున బీజేపీ కీలక నేత సత్యకుమార్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచారు. యాదవ సామాజిక వర్గానికి చెందిన సత్యకుమార్ బీసీల మద్దతును కూడగట్టేందుకు విస్తృత చర్చలు జరుపుతున్నారు. ఇప్పటికే బీసీ సామాజిక వర్గానికి చెందిన ముదిగుబ్బ మండల అధ్యక్షులు ఆదినారాయణ యాదవ్ వైసీపీకి రాజీనామా చేసి సత్యకుమార్ కు మద్దతు ప్రకటించారు. ఈ నియోజకవర్గంలో బీసీల ప్రాబల్యం ఎక్కువగా ఉన్నా అగ్రవర్ణాలకు చెందిన నేతలే దాదాపు 50 సంవత్సరాలుగా ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నారు. ఇన్నేళ్లుగా టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్ పార్టీల తరపున అగ్ర నేతలే పోటీ చేస్తూ విజయం సాధిస్తూ వస్తున్నారు. తొలిసారిగా ఎన్డీయే కూటమి తరపున సత్య కుమార్ యాదవ్ కు పోటీ చేసే అవకాశం వచ్చింది.మొదట్లో బీజేపీ కూటమి అభ్యర్థిగా సత్యకుమార్ అని ప్రకటించడంతో వైసీపీ తరపున పోటీ చేస్తున్న కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి విజయం సులువని అంతా భావించారు. అనంతరం మారుతున్న సమీకరణాలతో పరిస్థితిలో మార్పు వచ్చింది. సత్యకుమార్ యాదవ్ కు మొదట్లో స్థానికంగా గట్టి మద్దతు లభించలేదు. అనంతరం బీసీ అభ్యర్థి అయిన ఆయనకు మద్దతు ఇస్తే తొలిసారిగా బీసీ అభ్యర్థిని గెలిపించుకున్నవారము అవుతామని చేనేత వర్గాల్లోకి ఆయన వర్గీయులు బలంగా తీసుకెళ్తున్నారు. ఇది సత్ఫలితాన్నివ్వొచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ధర్మవరం పట్టణంలో దాదాపు 80 వేల ఓటర్లు కలిగిన చేనేతలతో పాటు బోయ, బలిజ, ఏకుల, కురుబ సామాజిక వర్గాలు సంపూర్ణ మద్దతు కూడగడితే సత్యకుమార్ విజయానికి దోహదపడతాయని చర్చ సాగుతోంది.తనకు మద్దతు ఇచ్చిన ప్రతీ ఒక్కరికీ.. ప్రత్యర్థి పార్టీ నాయకులతో ఏ ఇబ్బంది వచ్చినా క్షేత్రస్థాయిలో పోరాడుతానని సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేస్తున్నారు. ఆయన ఇస్తున్న బలమైన భరోసాతో వైసీపీ అభ్యర్థి కేతిరెడ్డి వెంకట్రాంరెడ్డి వ్యతిరేక వర్గీయులు ధైర్యంగా ముందుకు వస్తున్నారు. తనకు మద్దతిస్తున్న బీజేపీ, టీడీపీ, జనసేన కార్యకర్తలు నాయకులందరికీ ఎన్నికల తరువాత కూడా అండగా నిలుస్తానని సత్య కుమార్ హామీ ఇస్తుండడంతో ఆయన వెంట నడవడానికి సిద్ధమవుతున్నారు. సత్యకుమార్ కు జాతీయ స్థాయిలో మంచి పలుకుబడి ఉంది. సౌమ్యుడిగా పేరున్న ఆయన.. దాదాపు 30 సంవత్సరాలు రాజకీయాల్లో ఉన్నా ఎవరిపైన వ్యక్తిగత విమర్శలు చేసిన దాఖలాలు లేవు. ధర్మవరం చేనేత పరిశ్రమ అభివృద్ధి చెందాలంటే సత్య కుమార్ లాంటి నాయకుడు అవసరమని పరిశ్రమ అభివృద్ధిలో కీలక భూమిక వహించే దేశవ్యాప్తంగా చీరలను ఎగుమతి చేసే చేనేత రంగ వ్యాపారులు అభిప్రాయపడుతున్నారు.

ఇప్పటికే కూటమి అభ్యర్థిగా సత్యకుమార్ నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అటు, టీడీపీ నేత పరిటాల శ్రీరామ్ ఆయనకు తన మద్దతు ప్రకటిస్తూ ప్రచారం కొనసాగిస్తున్నారు. మరోవైపు, ధర్మవరం టికెట్ ఆశించి భంగపడ్డ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత గోల్డ్ సూర్యనారాయణ ఇప్పటివరకు తన నిర్ణయాన్ని ప్రకటించకపోవడంతో కొంత అయోమయ పరిస్థితి నెలకొంది. పరిటాల శ్రీరామ్ లాగే మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల కూడా సత్యకుమార్ కు మద్దతిస్తే గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు

## పసిడి, వెండి పరుగో పరుగు..!

### తొలిసారిగా రికార్డు స్థాయికి ధర..!



బంగారం, వెండి ధరలు పరుగులు తీస్తున్నాయి. రోజురోజుకు సరికొత్త రికార్డులను నమోదు చేస్తున్నాయి. ఇప్పటికే ఆల్‌టైమ్ హైకి చేరిన బంగారం ధరలు మంగళవారం మార్కెట్‌లో మరోసారి భారీగా పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్ నేపథ్యంలో దేశీయ మార్కెట్లలో తీవ్ర ప్రభావం పడుతున్నది. పెరుగుతున్న ధరలతో సామాన్యులకు అందకుండాపోతున్నది. అయితే, ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా మదుపరులు బంగారంపై పెట్టుబడుల వైపు దృష్టి సారిస్తున్నారు.దీంతో డిమాండ్ పెరిగి.. ధరలు పెరుగుతూ వస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ బంగారం ఔన్స్‌కు 2,385.35 డాలర్లు పలుకుతున్నది. యూఎస్ గోల్డ్ ఫ్యూచర్స్ 2,401.90 వద్ద కొనసాగుతున్నది. మిడిల్ ఈస్ట్‌లో సంక్షోభం, సెంట్రల్ బ్యాంకుల నిర్ణయాలతో పసిడికి విపరీతంగా డిమాండ్ నెలకొన్నది. రాబోయే ఆరు నెలల నుంచి ఏడాదిన్నర వరకు బంగారం ఔన్స్‌కు 3వేల డాలర్ల మార్క్‌ను దాట వచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక స్పాట్ వెండి ఔన్స్‌కు 28.69 డాలర్లు పలుకుతున్నది. ఇదిలా ఉండగా దేశీయ మార్కెట్లలో మంగళవారం బంగారం ధరలు ఆల్‌టైం రికార్డు స్థాయికి చేరింది.తొలిసారిగా రూ.75వేలకు చేరువైంది. 22 క్యారెట్ల బంగారంపై రూ.900 పెరిగి తులం రూ.67,950కి ఎగిసింది. 24 క్యారెట్ల పసిడిపై రూ.980కి పెరిగి తులానికి రూ.74,130కి చేరింది. దేశంలోని వివిధ నగరాల్లో బంగారం ధరలను పరిశీలిస్తే.. చెన్నైలో 22 క్యారెట్ల గోల్డ్ రూ.68,700 పెరగ్గా.. 24 క్యారెట్ల పసిడి రూ.74,950కి పెరిగింది. ఆర్థిక రాజధాని ముంబయి నగరంలో 22 క్యారెట్ల పుత్తడి రూ.67,950 ఉండగా.. 24 క్యారెట్ల గోల్డ్ రూ.74,130కి చేరింది.దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల గోల్డ్ రూ.68,100 ఉండగా.. 24 క్యారెట్ల పసిడి రూ.74, 280కి పెరిగింది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల స్వర్ణం రూ.67,950కి చేరగా.. 24 క్యారెట్ల బంగారం రూ.74,130కి ఎగిసింది. మరో వైపు బంగారంతో వెండి ధర సైతం పోటీపడుతున్నది. మంగళవారం ఒకే రోజు వెండి రూ.1000 పెరుగు దలను నమోదు చేసింది. ఢిల్లీలో కిలోకు రూ.87వేల మార్క్‌ను చేరు కొని రికార్డు స్థాయికి చేరింది. ఇక హైదరాబాద్ మార్కెట్‌లో తొలిసారిగా రూ.90,500 ధర పలుకుతున్నది.

## 21 లక్షల మందికి గ్యాస్ సబ్సిడీ

హైదరాబాద్, ఏప్రిల్ 16, (న్యూస్ పల్స్)తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్యాస్ సబ్సిడీకి సంబంధించిన వివరాలను వెల్లడించింది మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నట్లు ఫిబ్రవరి 27న ప్రకటించిన విషయం తెలిసిందే. అర్హులైన వారి నుంచి ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తులు స్వీకరించారు. అయితే ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు 18 లక్షల మంది లబ్ధి పొందారు. ఇప్పటి వరకు 21 లక్షల మంది గ్యాస్ సిలిండర్లు తీసుకున్నారు.2023 ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల హామీ ఇచ్చింది. తాము అధికారంలోకి వచ్చాక 100 రోజుల్లో 6 గ్యారెంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారెంటీల్లో ఒకటైన మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించారు. ఈగ్యారెంటీలో రెండు హామీలు ఉన్నాయి. వీటిలో ఒకటి ఉచిత బస్సు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే ఉచిత బస్సును ప్రారంభించారు. దీనిలో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన యువతులు, మహిళలు ఆధార్ కార్డు చూపిస్తు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు.ఇదే మహాలక్ష్మి పథకంలో రెండో హామీ రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం. దీనిని ఫిబ్రవరి 27న ప్రారంభించారు. అప్పటి వరకు ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా దరఖాస్తులను స్వీకరించింది. దరఖాస్తులన్నింటినీ పరిశీలించిన తరువాత 38,33,615 మంది అర్హులుగా తేల్చింది. వీరు ముందుగా గ్యాస్ సిలిండర్ ను అప్పుడున్న ధరకే బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఆ తరువాత వారి ఖాతాల్లోకి రూ.500 పోను మిగతా మొత్తం రిటర్న్ గా వస్తుంది. గ్యాస్ సిలిండర్ పథకం ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు 18,86,045 మంది ఖాతాల్లోకి రూ.500 మినహా మిగతా మొత్తం నగదు జమ అయింది. ఇంకొందరు రెండో సిలిండర్ తీసుకొని రాయితీ పొందారు. ఇలా మొత్తం 21,29,460 మంది ఖాతాల్లోకి సబ్సిడీ మొత్తం వేసినట్లు పౌరసరఫరాల శాఖ తెలిపింది. అయితే చాలా మంది దరఖాస్తు చేసుకున్నా సబ్సిడీని పొందలేదు. అలాంటి వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం తెలిపింది. ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉన్నందున ఆ ప్రక్రియ ఆలస్యం అయ్యే అవకాశం ఉంది.

## పొలిటికల్ క్యాంపెయిన్లు...

విజయవాడ, ఏప్రిల్ 16,ఆ పార్టీ, ఈ పార్టీ అనే తేడా లేదు.. ఏపీలో అధికార, విపక్షాలు పోటాపోటీగా నిర్వహిస్తున్న రోడ్ షోలు సామాన్యులకు నరకం చూపిస్తున్నాయి. మిట్ట మధ్యాహ్నాలైన, అర్థరాత్రులైనా గంటల తరబడి రోడ్ల మీదలో వాహనాలు నిలిచిపోతున్నాయి. జనం కోసం జనంలోకి వస్తున్నామని చెబుతున్న పార్టీల నేతలు తమ చర్యలతో జనాన్ని ఇబ్బంది పెడుతున్నామనే విషయాన్ని మాత్రం చాలా సులువుగా విస్మరిస్తున్నాయి.ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత ఏపీలో రోడ్ల మీద ప్రయాణం నరకంలా మారింది. రాజకీయ పార్టీలు పోటా పోటీగా రోడ్ షోలు నిర్వహిస్తున్నాయి. ప్రధాన పార్టీలైన వైసీపీ, టీడీపీ, జనసేనలు నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారాలు నిత్యం ఏదో ఒక ప్రాంతంలో జనాన్ని ఇబ్బంది పెడుతూనే ఉన్నాయి.ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందు నుంచి ఏపీ రాజకీయ పార్టీలు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. టీడీపీ తరపున చంద్రబాబు, నారా లోకేష్ వేర్వేరుగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తుంటే, జగన్మోహన్ రెడ్డి మేమంతా సిద్దం పేరుతో ప్రచారాన్ని ప్రారంభించారు. పవన్ కళ్యాణ్ కూడా ఇటీవల విడిగా వారాహి యాత్రలు, ఎన్డీఏ కూటమిలో భాగంగా చంద్రబాబుతో రోడ్ షోలు నిర్వహిస్తున్నారు.ఏ పార్టీ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టినా ఆ సభలు, సమావేశాలకు ఎన్ని లక్షల మంది హాజరయ్యారనే ప్రచారమే ప్రధాన అంశంగా మారుతోంది. వైసీపీ నిర్వహించిన సిద్ధం సభలకు ఒక్కో సభకు పది లక్షల మంది హాజరయ్యారని ప్రచారం జరిగింది.వందలు, వేల మంది ప్రయాణానికి సరిపోయే రోడ్ల మీద వేల సంఖ్యలో వాహనాలు వచ్చే బలప్రదర్శన కోసం వచ్చేస్తున్నాయి. హంగు, ఆర్భాటంతో రాజకీయ పార్టీలు చేస్తున్న యాత్రలు సామాన్య జనానికి నరకం చూపిస్తున్నాయి. ఇక జాతీయ రహదారులపై జరుగుతున్న యాత్రలతో రోడ్ల మీద ప్రయాణాలు అంటేనే ప్రజలు హడలిపోవాల్సి వస్తోంది.శనివారం సాయంత్రం నంబూరు, మంగళగిరి, తాడేపల్లి మీదుగా సిఎం జగన్మోహన్ రెడ్డి బస్సు యాత్ర.. తాడేపల్లిలో కృష్ణా వారధిపైకి వచ్చింది. వారధి వరకు ఆరు లేన్లతో ఉండే చెన్నై-కోల్‌కత్తా జాతీయ రహదారి, వారధిపై డబుల్ లేన్‌గా మారిపోతుంది.సిఎం జగన్ వేలాది మంది కార్యకర్తలు, అభిమానులు, వందలాది వాహనాలతో ర్యాలీగా విజయవాడలోకి ప్రవేశించారు. ఈ కార్యక్రమం గంటపాటు సాగింది. సిఎం కాన్వాయ్ హైవే దాటుకుని విజయవాడ రోడ్లలోకి వెళ్లినా తర్వాత కూడా

### గంటల కొద్ది ట్రాఫిక్ జామ్

జాతీయ రహదారిపై ట్రాఫిక్ క్లియర్ కాలేదు. విజయవాడ వారధి నుంచి గుంటూరు వరకు దాదాపు 30కిలోమీటర్ల పొడవున వాహనాలు నిలిచిపోయాయి. సిక్స్‌లేన్ మీద ప్రయాణించిన వాహనాలు మెల్లగా ముందుకు సాగుతూ విజయవాడలోకి రావడానికి దాదాపు రెండున్నర గంటల సమయం పట్టింది.రాజకీయ ప్రదర్శనలు, ర్యాలీల సమయంలో వివిఐపి మూమెంట్ పెడుతున్న శ్రద్ధలో పదో వంతు కూడా పోలీసులు ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ఉంచడం లేదు. ట్రాఫిక్ నెమ్మదించిన సమయంలో ఆర్టీసీ బస్సులు, భారీ వాహనాలు బ్రేక్ డౌన్ అయితే ఇక జనం పని అయిపోయినట్టే. ఆ వాహనాలను క్లియర్ చేయడానికి క్రేన్లు వారధి సమీపంలో మాత్రమే ఉంటాయి. ట్రాఫిక్ దాటుకుని అవి స్పాట్‌కు చేరాలంటే గంటల సమయం పడుతోంది. తరచూ ఈ సమస్య తలెత్తుతోంది.సోమవారం సిఎం జగన్ బస్సు యాత్ర ప్రారంభించిన తర్వాత కోల్‌కత్తా జాతీయ రహదారిపై గన్నవరం సమీపంలో వాహనాలు నిలిచిపోయాయి. సిఎం బస్సు యాత్ర సాగే రూట్ మ్యాప్ విషయంలో పోలీసులకు ముందస్తు సమాచారం ఉన్నా వాటిపై ప్రజలకు మాత్రం అవగాహన కల్పించడం లేదు. ట్రాఫిక్ మళ్లింపులు, భారీ వాహనాల నియంత్రణ, వాహనదారులకు అవగాహన లేకపోవడంతో ఎన్నికల ర్యాలీలు జరిగే రోడ్లపైకి వెళ్లిన వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకుపోతున్నాయి.గంటల తరబడి వృధాగా ఇంధనం ఖర్చు చేయాల్సి వస్తోంది. చిన్నాచితక వాహనాలు, గూడ్స్ క్యారియర్లు ఇంధనం పూర్తిగా ఖర్చై రోడ్డు మీద ఆగిపోతున్న ఘటనలు కూడా ఉన్నాయి. ఎన్నికల ర్యాలీలు, రోడ్ షోల విషయంలో పార్టీలను నియంత్రించలేని పోలీసులు కనీసం ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వడంలో కూడా విఫలం అవుతున్నారు.సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలన వినియోగించుకోవడంలో ఏపీ పోలీసులు పూర్తిగా విఫలం అయ్యారు. హైదరాబాద్ వంటి నగరాల్లో ట్రాఫిక్ అప్డేట్స్ విషయంలో ఎఫ్ ఎం రేడియోలు, సోషల్ మీడియా హ్యాండిల్స్ ద్వారా విస్తృత ప్రచారం కల్పిస్తారు. ఏపీలో ఆర్టీజిఎస్, విపత్తుల నిర్వహణ శాఖల ద్వారా మొబైల్ అప్డేట్స్ చేసే అవకాశం ఉన్నా వాటిని వినియోగించుకోవడంలో మాత్రం విఫలం అవుతున్నారు.

## స్వశక్తితో ఉన్నత శిఖరాలకు ఎదిగి పలువురికి మార్గదర్శకంగా నిలిచిన మహా మనిషి మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్

### -నేడు ఆయన వర్ధంతి



వృత్తి రీత్యా, వ్యక్తిత్వ రీత్యా, సంస్కార రీత్యా సర్వేపల్లి మహోన్నతుడు. పువ్వ పుట్టగానే పరిమళిస్తుందన్నట్టు చిన్నతనం నుంచి అసాధారణ ప్రజ్ఞా పాటవాలను ప్రదర్శించిన డాక్టర్ సర్వేపల్లి.. స్వశక్తితో ఉన్నత శిఖరాలకు ఎదిగి పలువురికి మార్గదర్శకంగా, తన వృత్తి ధర్మానికి మకుటంగా వెలిగారు. గురువులకే గురువుగా ఉపాధ్యాయవృత్తికే ఆదర్శంగా నిలిచారు ఆయన..సర్వేపల్లి రాధాకృష్ణన్ సెప్టెంబర్ 5, 1888 జన్మించి? ఏప్రిల్ 17, 1975 మరణించారు. భారతదేశపు మొట్టమొదటి ఉపరాష్ట్రపతి మరియు రెండవ రాష్ట్రపతి కూడా. అంతేకాదు భారతీయ తాత్వికచింతనలో పాశ్చాత్య తత్వాన్ని ప్రవేశ పెట్టినాడని ప్రతీతి. రెండు పర్యాయాలు ఉపరాష్ట్రపతి పదవి చేపట్టి, తరువాత రాష్ట్రపతిగా ఒక పర్యాయం పదవిని చేపట్టి, భారతదేశపు అత్యంత క్లిష్టకాలంలో(చైనా, పాకిస్తానులతో యుద్ధ సమయం) ప్రధానులకు మార్గనిర్దేశం చేశారు.సర్వేపల్లి రాధాకృష్ణన్ 5-9-1888న మద్రాసుకు ఈశాన్యంగా 64 కి.మీల దూరమున ఉన్న తిరుత్తణిలో సర్వేపల్లి వీరస్వామి, సీతమ్మ దంపతులకు జన్మించాడు. వారి మాతృభాష తెలుగు. సర్వేపల్లి బాల్యము, విద్యాభ్యాసము ఎక్కువగా తిరుత్తణి మరియు తిరుపతిలోనే గడిచిపోయాయి. ప్రాథమిక విద్య తిరుత్తణిలో సాగింది. తిరుపతి, నెల్లూరు, మద్రాసు క్రిస్టియన్ కాలేజీ మున్నగుచోట్ల చదివి ఎం.ఏ పట్టా పొందాడు. బాల్యం నుండి అసాధారణమైన తెలివితేటలు కలవాడాయాన. 1906లో 18 సంవత్సరాల చిరుప్రాయంలో శివకామమ్మతో వివాహము జరిగింది. వీరికి ఐదుగురు కూతుళ్ళు, ఒక కుమారుడు కలిగారు.వీళ్లది చాలా పేద కుటుంబం. ఉన్నత విద్య చదివించే స్తోమత లేదని తండ్రి వీరాస్వామి కొడుకును పూజారిగా చేయమన్నారు. కానీ రాధాకృష్ణన్‌కు చదువంటే ప్రాణం. అందుకే ఉన్నత పాఠశాల చదువుకోసం తిరుపతిలోని మిషనరీ పాఠశాలలో చేరారు. ఇక అప్పటినుంచీ ఈయన చదువంతా ఉపకారవేతనాలతోనే సాగిపోయింది. భోజనం చేసేందుకు అరిటాకు కూడా కొనలేని పరిస్థితుల్లో ఆయన నేలను శుభ్రపరచుకొని భోజనం చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి.మద్రాసు క్రిస్టియన్ కళాశాలలో తత్వశాస్త్రంలో ఎమ్మే పూర్తిచేసిన రాధాకృష్ణన్ ఇరవై ఏళ్ల వయసులోనే మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో బోధకుడిగా చేరారు. ఆయన పాఠం చెప్పే తీరు విద్యార్థుల్లో ఎంతో ఆసక్తి కలిగించేది. ఆయన రోజులో 12 గంటలపాటు పుస్తకాలు చదువుతూనే ఉండేవారు. ఎన్నో విలువైన వ్యాసాలు, పరిశోధన పత్రాలను రాసేవారు. రాధాకృష్ణన్ మైసూర్ విశ్వవిద్యాలయం, కోల్‌కతా విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్ పదవులు చేపట్టడమే కాదు, ఆంధ్రా యూనివర్సిటీ, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయాల్లో ఉపకులపతి (వైస్‌ఛాన్స్‌లర్) గా పనిచేశారు. రష్యాలో భారత రాయబారిగా కూడా పనిచేశారు.ఆయన రాసిన 'ఇండియన్ ఫిలాసఫీ' పుస్తకం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ప్రత్యేక ఆహ్వానంపై ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ప్రసంగించారు. 'యూనివర్సిటీ ఎడ్యుకేషన్ కమిషన్'లో సభ్యుడిగా ఉండి మన విద్యా వ్యవస్థ అభివృద్ధికి ఎన్నో విలువైన సలహాలు, సూచనలు ఇచ్చారు రాధాకృష్ణన్.1952లో మన మొదటి ఉపరాష్ట్రపతిగా, 1962లో భారత రెండో రాష్ట్రపతిగా అత్యున్నత పదవులు చేపట్టారు. 1954లో భారతరత్న పురస్కారం దక్కింది. అయినా ఏనాడూ ఆడంబరాలకు పోలేదు.రాష్ట్రపతిగా ఉన్నప్పుడు వచ్చే వేతనంలో కేవలం 25 శాతం తీసుకుని మిగతాది ప్రధాన మంత్రి సహాయ నిధికి తిరిగిచ్చేవారు.రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నప్పుడు విద్యార్థులకు శ్రద్ధగా బోధించడమే కాదు, వారిపై ప్రేమాభిమానాలు చూపేవారు. ఆయన మైసూరు నుంచి కలకత్తాకు ప్రొఫెసర్‌గా వెళ్లేప్పుడు గుర్రపు బండిని పూలతో అలంకరించి తమ గురువును కూర్చోబెట్టి రైల్వేస్టేషన్ వరకు విద్యార్థులే లాక్కుంటూ వెళ్లారట.రాధాకృష్ణన్ రాష్ట్రపతిగా ఉన్నప్పుడు ఆయన శిష్యులు, అభిమానులు పుట్టినరోజును ఘనంగా చేస్తామని కోరగా, దానికి బదులు ఆ రోజును ఉపాధ్యాయ దినోత్సవంగా చేయాలని ఆయన కోరారట. ఆరోజు నుంచే ఆయన పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది.

## డిసెంబర్ నాటికి అయోధ్య గ్రాండ్ రామాలయం పూర్తి : నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా



ఈ ఏడాది డిసెంబర్ నాటికి అయోధ్య రామాలయ నిర్మాణ పనులు పూర్తి చేయనున్నట్లు రామ మందిరం నిర్మాణ కమిటీ ప్రకటించింది. నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా ఆధ్వర్యంలో రామనవమి ఉత్సవాల సన్నాక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ పనులపై ఆయన సమీక్షించారు. ఇప్పటికే గర్భగుడి ఆలయ పనులు పూర్తికావడంతో బాల రాముడిని ప్రతిష్ఠించగా.. దర్శనాలు కొనసాగుతున్నాయి. ఆలయంలో మిగతా పనులు శరవేగంగా సాగుతుండగా పనులను పరిశీలించారు.ప్రధాన ఆలయ ప్రాకార నిర్మాణానికి రాయి అవసరమని చెప్పారు. ఈ రాళ్లను చెక్కుతున్నారన్నారు. భక్తుల ఫెసిలిటీ సెంటర్ పనులు త్వరలోనే పూర్తవుతాయన్నారు. డిసెంబర్ 2024 నాటికి ఆలయ పనులు పూర్తవుతాయి. జనవరి 2025 నుంచి ఆలయం మొత్తం అందుబాటులోకి రానున్నాయి. రామ నవమి తర్వాత ఆలయం పూర్తయ్యే వరకు సాధారణ భక్తుల దర్శనాలను నిలిపివేస్తారని వస్తున్న వార్తలను ట్రస్ట్ తోసిపుచ్చింది. ఎట్టి పరిస్థితుల్లోనూ దర్శనాలను నిలిపివేయమని స్పష్టం చేసింది. భక్తులకు సాధారణ పద్ధతిలోనే దర్శనాలు కొనసాగుతాయని పేర్కొంది.రామనవమి రోజున మధ్యాహ్నం 12.16 గంటలకు సూర్య కిరణాలు రామ్‌లల్లా నుదుటన తిలకంగా నాలుగు నుంచి ఐదు నిమిషాల వరకు కనిపిస్తాయని నృపేంద్ర మిశ్రా తెలిపారు. అలాగే ఉదయం 3.30 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు రామ్‌లల్లా దర్శనాలు కొనసాగనున్నాయి. రామనవమి సందర్భంగా 3.30 గంటలకు బ్రహ్మ ముహూర్తంలో మేల్కొలిపి.. మంగళహారతి, అభిషేకంతో పాటు దర్శనాలు కొనసాగుతాయని రామజన్మభూమి క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ తెలిపారు.


## ఎన్నికల సీజన్‌లో ప్రభుత్వ ఉద్యోగులపై ఈసీ నిఘా




ఢిల్లీ: ఎన్నికల విధుల్లో ఉద్యోగులది కీలక పాత్ర. ఈ క్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల వ్యక్తిగత సోషల్ మీడియా అకౌంట్స్‌పై ఎన్నికల కమిషన్ నిఘా పెట్టింది.వాళ్లు ఉపయోగించే వాట్సాప్ గ్రూపులు, ఫేస్‌బుక్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్స్‌ని ప్రత్యేక బృందాలతో పరిశీలిస్తోంది. గతంలో ఆరోపణలు ఉన్న వారిపై మరింత ఫోకస్ పెట్టినట్టు సమాచారం. ఓ నేతకు అనుకూలంగా సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేసినా.. వాటిని ఫార్వర్డ్ చేసినా ఎన్నికల కోడ్ ఉల్లంగించినట్టుగానే పరిగణిస్తారు. ఆరోపణలు వచ్చిన ఉద్యోగి ఫోన్ కాల్ డేటాను కూడా పరిశీలించే అవకాశం లేకపోలేదు.పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగులదే కీలకపాత్ర. రాష్ట్రవ్యాప్తంగా 1.25 లక్షల మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉన్నారు. 1.5 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులున్నారు. వీళ్ళలో దాదాపు 90% ఎన్నికల విధుల్లో పాల్గొంటారు. ఉద్యోగుల్లో 4బిష్ణ క్లాస్ తప్ప అందరికీ ఎన్నికల విధులు తప్పనిసరి. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో వాళ్లంతా పనిచేస్తుంటారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల క్రమంలో వీరికి ప్రత్యేక నియమావళిని ఎన్నికల కమిషన్ జారీ చేసింది. రాజకీయ నేతలతో ఎలాంటి సంబంధాలు ఉండకూడదని అందులో స్పష్టం చేసింది. ప్రతి రాజకీయ నేత సమావేశం వీడియో చిత్రీకరణ ఉంటుందని.. ఇందులో ఉద్యోగులు ఉన్నట్టు తెలిసినా.. నేతలతో సంబంధాలు ఉన్నట్టు ఆధారాలతో ఫిర్యాదులు వచ్చినా తక్షణమే సస్పెన్షన్ తప్పదని స్పష్టం చేసింది.

## కేంద్ర బృందాల దర్యాప్తు.. శ్వేత పత్రం విడుదల చేయాలని దీదీ డిమాండ్

కోల్‌కతా : కేంద్ర బృందాలు జరిపిన దర్యాప్తుపై శ్వేతపత్రం విడుదల చేయాలని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ డిమాండ్ చేశారు. అధికార పార్టీ టీఎంసీ అవినీతి చేసిందంటూ ప్రధాని మోదీ అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు.పశ్చిమ బెంగాల్ జల్పాయిగురి జిల్లా మొయినాగురిలో దీదీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ర్యాలీలో అవినీతి ఆరోపణలంటూ రాష్ట్రంలో దర్యాప్తు చేసేందుకు కేంద్రం 300 కేంద్ర బృందాలను పంపింది. కానీ వారు ఒక్క ఆధారాన్ని కూడా సేకరించలేదని దుయ్యబట్టారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులపై ప్రధాని మోదీ రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలు ఉపాధి హామీ పథకం కింద పనిచేశారు. కానీ డబ్బులు చెల్లించలేదని.. ఆ పథకం నిధులు ఏమయ్యాయి? అని ప్రశ్నించారు.బీజేపీ 'బెంగాలీ వ్యతిరేక పార్టీ' అని అన్నారు. నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజెన్స్ (ఎన్ఆర్‌సీ) ముసుగులో గిరిజనులు, దళితులు, ఓబీసలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు .బెంగాల్‌లో ఎన్ఆర్‌సీని అనుమతించబోమని ఆమె తేల్చిచెప్పారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో బీజేపీతో పోరాడుతున్నది టీఎంసీ మాత్రమేనన్న మమతా.. సీపీఎం, కాంగ్రెస్‌లు మాత్రం కమలం గెలుపు కోసం కలిసి పనిచేస్తున్నాయని ఎద్దేవా చేశారు.



# శ్రీ ప్రస్థానం

## సంపాదకీయం

## మితిమీరుతున్న ప్రలోభాలు...

ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం కోసం రాజకీయ పార్టీలు అనేక రకాలుగా ప్రయత్నిస్తుంటాయి. వాటిని అడ్డుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కూడా అదే స్థాయిలో ప్రయత్నాలు సాగిస్తూ ఉంటుంది. ఓటర్లకు నేరుగా నగదు పంపిణీ నుంచి మొదలుపెట్టి మద్యం, మాదక ద్రవ్యాలు, బంగారం, వెండి వంటి విలువైన లోహాలు, ఖరీదైన బహుమతుల రూపంలో ప్రలోభాలకు గురి చేసే అవకాశం ఉంటుంది. దీన్ని అరికట్టేందుకు ఈసీ ప్రతి రాష్ట్రంలో జనరల్ అబ్జర్వర్లతో పాటు పోలీస్ అబ్జర్వర్లను పెట్టి, ప్రభుత్వ యంత్రాంగంతో ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రతిరోజూ దేశంలో అనేక ప్రాంతాల్లో పెద్ద మొత్తంలో నగదు, మద్యం, మాదక ద్రవ్యాల రూపంలో రికవరీ జరుగుతోంది. మార్చి 1 నుంచి ఇప్పటి వరకు లెక్కేస్తే మొత్తం రూ. 4,650 కోట్ల విలువైన రికవరీ చేసినట్టు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. అంటే సగటున రోజుకు రూ. 100 కోట్ల మేర రికవరీ జరుగుతోంది. పార్లమెంట్‌కు జరిగిన మొట్టమొదటి ఎన్నికల నుంచి ఇప్పటి వరకు జరిగిన అన్ని అన్నికల్లో ఇది అత్యధిక మొత్తంగా రికార్డుల్లోకి ఎక్కింది. ఇందులో నగదు రూపంలో రూ. 395.39 కోట్లు స్వాధీనం చేసుకోగా, బంగారం ? ఇతర విలువైన లోహాల రూపంలో రూ. 562.10 కోట్లు రికవరీ చేసినట్టు ఈసీ వెల్లడించింది. అలాగే మద్యం రూపంలో రూ. 489.31 కోట్లు విలువచేసే 3.58 కోట్ల లీటర్లు స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించింది. గంజాయి నుంచి మొదలుపెట్టి కొకైన్ వరకు వివిధ రూపాల్లో ఉన్న మాదకద్రవ్యాలను కూడా ఈసీ అధికారులు భారీ మొత్తంలో స్వాధీనం చేసుకున్నారు. మొత్తం జరిగిన రికవరీల్లో రూ. 2,068.85 కోట్లు విలువ చేసే డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నట్టు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. అంటే.. రికవరీల్లో సింహభాగం (45% ) వాటా మాదకద్రవ్యాలదే అని అర్థమవుతోంది. ఇక టీవీలు, ఫ్రిడ్జిలు, మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ గృహోపకరణాలు, బహుమతుల రూపంలో రూ. 1,142.49 కోట్ల మేర స్వాధీనం చేసుకున్నామని వివరించింది. దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు వివిధ రూపాల్లో ఈసీ స్వాధీనం చేసుకున్న మొత్తం రూ. 4,658 కోట్లలో అత్యధికంగా రాజస్థాన్ నుంచి రూ. 778.52 కోట్లు స్వాధీనం చేసుకోగా, ఆ తర్వాతి స్థానంలో రూ. 605 కోట్లతో గుజరాత్ ద్వితీయ స్థానంలో నిలిచింది. తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణ నుంచి రూ. 121.84 కోట్ల మేర రికవరీ చేసుకోగా, ఆంధ్రప్రదేశ్ నుంచి రూ. 125.97 కోట్లు స్వాధీనం చేసుకున్నట్టు ఈసీ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఎన్నికల అక్రమాలు, అవకతవకల్లో అత్యల్పంగా లద్దాక్, లక్షద్వీప్ ప్రాంతాలు నిలిచాయి. 2019 సార్వత్రిక ఎన్నికల్లో మొత్తం కలిపి ఈసీ స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ రూ. 3,475 కాగా, ఆ రికార్డును ఈసీ ఇప్పటికే అధిగమించి దూసుకెళ్తోంది. జూన్ 1తో ముగియనున్న 7 విడతల ఎన్నికల నాటికి ఈసీ ఇంకా ఎంత మొత్తంలో రికవరీ చేసుకుంటుంది అన్నది ఊహకే అందడం లేదు. సమగ్ర ప్రణాళిక, సంయుక్త కార్యాచరణ, దర్యాప్తు సంస్థలు, భద్రతా బలగాల మధ్య సమన్వయంతో పాటు పౌరుల సహకారంతోనే ఇంత పెద్ద మొత్తంలో స్వాధీనం చేసుకోగల్గుతున్నామని ఈసీ ఒక ప్రకటనలో పేర్కొంది. కేంద్ర ఎన్నికల సంఘం రూపొందించిన ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ దేశవ్యాప్తంగా తనిఖీలు, రికవరీల్లో కీలక పాత్ర పోషిస్తోంది. తద్వారా సమన్వయంతో ఎన్నికల అధికారులు, బృందాలు పనిచేయగల్గుతున్నాయి. ఈ సిస్టం పరిధిలో 6,398 వేర్వేరు విభాగాలకు చెందిన జిల్లా నోడల్ అధికారులు, 734 మంది రాష్ట్ర నోడల్ అధికారులు, 59,000 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు ఉన్నాయి. ఈ సిస్టమ్‌ను ఉపయోగించడంపై నోడల్ ఆఫీసర్లకు ముందస్తుగా ఈసీ శిక్షణ ఇచ్చింది. దీన్ని 2023 నుంచే అమల్లోకి తీసుకురాగా.. ఆ ఏడాది జరిగిన వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో రూ. 2014.26 కోట్ల మేర సొమ్ము, మద్యం తదితరాలను స్వాధీనం చేసుకోగలిగింది. ఈ క్రమంలో నగదు, బంగారం వంటి విలువైన లోహాల అక్రమ రవాణాపై కేంద్ర దర్యాప్తు బృందాలు ఇన్‌కం ట్యాక్స్, రాష్ట్ర పోలీసులు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్, పోస్టల్ శాఖ, సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ వంటి సంస్థలు పనిచేస్తుండగా, మద్యం అక్రమ రవాణాపై రాష్ట్ర పోలీసులు, ఆయా రాష్ట్రాల ఎక్సైజ్ విభాగం అధికారులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ వంటి సంస్థలు పనిచేస్తున్నాయి. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు రాష్ట్ర పోలీసులతో పాటు నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరో, డైరక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ వంటి సంస్థలు పనిచేస్తున్నాయి. ఇలా అనేక దర్యాప్తు సంస్థలు, భద్రతా బలగాలను ఎన్నికల విధుల్లో వినియోగిస్తూ ఓటర్లను ప్రభావితం చేసే ఏ అంశాన్నీ వదిలిపెట్టకుండా కఠినంగా నిఘా అమలు చేస్తున్నట్టు ఈసీ వెల్లడించింది. ఎన్నికల కోడ్ అమల్లోకి రాకముందు నుంచీ ఈ రికవరీలు జరుగుతుండగా.. ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి నెలల్లో రూ. 12,000 కోట్లు విలువైన నగదు, మద్యం, మాదక ద్రవ్యాలు, బంగారం, బహుమతులను స్వాధీనం చేసుకున్నట్టు ఈసీ తెలిపింది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన మొబైల్ యాప్ సీ-విజిల్ ఇందులో కీలకపాత్ర పోషించింది. ప్రజల భాగస్వామ్యంతో 3,262 ఫిర్యాదులతో నగదు, మద్యం, ఉచిత బహుమతులను స్వాధీనం చేసుకున్నట్టు ఈసీ వివరించింది.. ప్రలోభాలకు ఆస్కారం లేకుండా ఎన్నికలు నిర్వహించడానికే తాము అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని, ఈ క్రమంలో కఠినంగా తనిఖీలు జరుగుతున్నాయని వెల్లడించారు. విధినిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తున్న ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు సహా ఎన్నికల అధికారులపై చర్యలు తీసుకోడానికి ఈసీ ఏమాత్రం వెనుకాడడం లేదు. తమిళనాడులోని నీలగిరి ప్రాంతంలో ఓ ప్రముఖ నేత కాన్వాయ్‌ను తనిఖీ చేసే విషయంలో అలసత్వం ప్రదర్శించినందుకు ఫ్లైయింగ్ స్క్వాడ్‌పై ఈసీ వేటు వేసింది. ఒక రాష్ట్రంలో సీఎం కాన్వాయ్, మరో రాష్ట్రంలో డిప్యూటీ సీఎం కాన్వాయ్‌ను తనిఖీ చేయకుండా వదిలేసిన అధికారులపై కూడా చర్యలు తీసుకున్నట్టు పేర్కొంది.

# పసిడి, వెండి పరుగో పరుగు..!

### తొలిసారిగా రికార్డు స్థాయికి ధర..!



బంగారం, వెండి ధరలు పరుగులు తీస్తున్నాయి. రోజురోజుకు సరికొత్త రికార్డులను నమోదు చేస్తున్నాయి. ఇప్పటికే ఆల్‌టైమ్ హైకి చేరిన బంగారం ధరలు మంగళవారం మార్కెట్‌లో మరోసారి భారీగా పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్ నేపథ్యంలో దేశీయ మార్కెట్లలో తీవ్ర ప్రభావం పడుతున్నది. పెరుగుతున్న ధరలతో సామాన్యులకు అందకుండాపోతున్నది. అయితే, ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా మదుపరులు బంగారంపై పెట్టుబడుల వైపు దృష్టి సారిస్తున్నారు. దీంతో డిమాండ్ పెరిగి.. ధరలు పెరుగుతూ వస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ బంగారం ఔన్స్‌కు 2,385.35 డాలర్లు పలుకుతున్నది. యూఎస్ గోల్డ్ ఫ్యూచర్స్ 2,401.90 వద్ద కొనసాగుతున్నది. మిడిల్ ఈస్ట్‌లో సంక్షోభం, సెంట్రల్ బ్యాంకుల నిర్ణయాలతో పసిడికి విపరీతంగా డిమాండ్ నెలకొన్నది. రాబోయే ఆరు నెలల నుంచి ఏడాదిన్నర వరకు బంగారం ఔన్స్‌కు 3వేల డాలర్ల మార్క్‌ను దాట వచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక స్పాట్ వెండి ఔన్స్‌కు 28.69 డాలర్లు పలుకుతున్నది. ఇదిలా ఉండగా దేశీయ మార్కెట్లలో మంగళవారం బంగారం ధరలు ఆల్‌టైం రికార్డు స్థాయికి చేరింది. తొలిసారిగా రూ. 75వేలకు చేరువైంది. 22 క్యారెట్ల బంగారంపై రూ.900 పెరిగి తులం రూ.67,950కి ఎగిసింది. 24 క్యారెట్ల పసిడిపై రూ.980కి పెరిగి తులానికి రూ.74,130కి చేరింది. దేశంలోని వివిధ నగరాల్లో బంగారం ధరలను పరిశీలిస్తే..

చెన్నైలో 22 క్యారెట్ల గోల్డ్ రూ.68,700 పెరగ్గా.. 24 క్యారెట్ల పసిడి రూ.74,950కి పెరిగింది. ఆర్థిక రాజధాని ముంబయి నగరంలో 22 క్యారెట్ల పుత్తడి రూ.67,950 ఉండగా.. 24 క్యారెట్ల గోల్డ్ రూ.74,130కి చేరింది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల గోల్డ్ రూ.68,100 ఉండగా.. 24 క్యారెట్ల పసిడి రూ.74, 280కి పెరిగింది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల స్వర్ణం రూ.67,950కి చేరగా.. 24 క్యారెట్ల బంగారం రూ.74,130కి ఎగిసింది. మరో వైపు బంగారంతో వెండి ధర సైతం పోటీపడుతున్నది. మంగళవారం ఒకే రోజు వెండి రూ.1000 పెరుగుదలను నమోదు చేసింది. ఢిల్లీలో కిలోకు రూ.87వేల మార్క్‌ను చేరు కొని రికార్డు స్థాయికి చేరింది. ఇక హైదరాబాద్ మార్కెట్‌లో తొలిసారిగా రూ.90,500 ధర పలుకుతున్నది.

# హైదరాబాద్ లో ఇప్పుడు కాక...ఇంకెప్పుడు

### ఓటింగ్ శాతాన్ని అంచనా వేస్తున్న కమలం

హైదరాబాద్, ఏప్రిల్ 16, పాతబస్తీలో సుమారు నాలుగు దశాబ్దాలుగా తిరుగులేని శక్తిగా ఎదిగిన ఎంఐఎం పార్టీ ప్రాభవం తగ్గుతోందా? అంటే అవుననే సమాధానాలు వినబడుతున్నాయి. గత ఎన్నికల వరకు ఓల్డ్ సిటీలో ఎంఐఎం విజయంపై ఎవరికీ ఎటువంటి అనుమానాలు లేవు. అయితే నెలల క్రితం ముగిసిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు చూసిన తర్వాత పాతబస్తీలో ఎంఐఎంకు చెక్‌పెట్టడం కష్టమేమీకాదనే అభిప్రాయానికి రాజకీయ పార్టీలు వచ్చినట్లుగా కనబడుతోంది. శాసనసభ ఎన్నికలలో యాకుత్‌పురా నియోజకవర్గంలో ఎంఐఎం చావుతప్పి కన్ను లొట్టపోయినట్లుగా విజయం సాధించగా గోషామహల్‌లో బీజేపీ గెలుపును నిలువరించలేకపోయింది. హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం డీలిమిటేషన్ 2008లో జరిగింది. 1996లో జరిగిన ఎంపీ ఎన్నికలలో ఇక్కడి నుంచి బీజేపీ అభ్యర్థిగా మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు పోటీ చేసి సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ చేతిలో 73,273 ఓట్ల తేడాతో ఓడిపోయారు. 2004, 2009, 2014, 2019లలో జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో అసదుద్దీన్ ఒవైసీ వరుస విజయాలు సాధిస్తూ వస్తున్నారు. అంతకు ముందు అతని తండ్రి సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ 1984, 1989, 1991, 1996, 1998, 1999 వరసగా ఆరు పర్యాయాలు ఎంపీగా గెలిచారు. 2019లో లోక్ సభకు జరిగిన ఎన్నికలలో ఎంఐఎం అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ 58.95 శాతం ఓట్లతో గెలుపొందారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎంఐఎంకు ఎంతో ఘనమైన చరిత్ర ఉన్నప్పటికీ ప్రత్యర్థులు కూడా ప్రభావం చూపుతుండడంతో ఈ పర్యాయం ఆ ఘనత నిలబెట్టుకుంటుందా? అనేది చర్చనీయాంశంగా మారింది. హైదరాబాద్ లోక్ సభ పరిధిలో బోగస్ ఓట్లు అధికంగా ఉన్నాయని ఎన్నికల బరిలో ఉన్నఇతర పార్టీల అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. ఎన్నికలకు ముందు ఎంఐఎం పార్టీ వేల సంఖ్యలో బోగస్ ఓట్లు నమోదు చేయించిందని, వారిని గుర్తించి ఏరివేయాలని బీజేపీ అభ్యర్థి కొంపెల్ల మాధవీలత మొదటి నుంచి డిమాండ్ చేయడం పరిస్థితికి అద్దంపడుతోంది. బోగస్ ఓట్ల ఏరివేతతో పాటు హిందువుల ఓట్లు బీజేపీకి పడితే గెలిచే అవకాశాలు ఉన్నాయనే విశ్లేషణలో ఆమె ఉన్నారు. దీనికితోడు అయోధ్యలో శ్రీరామమందిరం నిర్మాణం, విగ్రహ ప్రతిష్ట అనంతరం హిందూ ఓటర్లలో మార్పు వచ్చిందని బీజేపీ బలంగా నమ్ముతోంది. పాతబస్తీలో ఎంఐఎంను ఓడించడానికి ఇంతకు మించిన అవకాశం ఇప్పుడుకాకపోతే మరెప్పుడు రాదని బీజేపీ అభ్యర్థి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఇది హిందువులను కూడా ఆలోచింపజేయడం శుభసూచకంగా భావిస్తూ గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికైనా పాతబస్తీలో ఎంఐఎంను గట్టిగా ఎదుర్కొనేది బీజేపీ ఒక్కటేననేది ఓటర్లలోకి తీసుకువెళ్లేందుకు ఆ పార్టీ అభ్యర్థి కృషి చేస్తున్నారు. అసెంబ్లీ ఫలితాలను విశ్లేషిస్తూ బీజేపీ అభ్యర్థి ప్రచారంతో ముందుకు సాగుతున్నారు. పూర్తి పాతబస్తీ ఓటర్లతో కూడిన హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో మలక్‌పేట్, కార్వాన్, గోషామహల్, చార్మినార్, చాంద్రాయణ్‌గుట్ట, యాకుత్‌పురా, బహదూర్‌పురా సెగ్మెంట్లు ఉన్నాయి. మొత్తం ఏడింటిలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రత్యర్థులు ఎంఐఎంకు గట్టిపోటీనిచ్చారు. గోషామహల్ నియోజకవర్గాన్ని బీజేపీ మరోమారు నిలబెట్టుకుంది. ఇక్కడ ఎంఐఎం పార్టీ బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా అభ్యర్థిని బరిలోకి దించలేదు. అయినా బీజేపీ గెలుపును నిలువరించలేకపోయారు. అలాగే యాకుత్‌పురాలో ఎంబీటీ కూడా గట్టి పోటీనిచ్చింది. యాకుత్‌పురాలో ఎంఐఎం కేవలం 878 స్వల్ప ఓట్ల తేడాతో గెలుపొందింది. ఇక్కడ ఎంఐఎం అభ్యర్థి జాఫర్ హుసేన్‌కు 32.86 శాతంతో 46,153 ఓట్లు, ఎంబీటీ అభ్యర్థి అమ్జదుల్లాఖాన్ 45,275 ఓట్లు పొందారు. బీజేపీ అభ్యర్థి ఎన్.వీరేంద్రబాబు యాదవ్ 15.92 శాతంతో 22,354 ఓట్లు సాధించారు. కార్వాన్ నియోజకవర్గంలో ఎంఐఎం అభ్యర్థి 83,388 ఓట్లు సాధించారు. అయితే ఇక్కడి నుంచి పోటీ చేసిన బీజేపీ అభ్యర్థి అమర్‌సింగ్ 41,402 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి ఐందాల కృష్ణయ్యకు 29,194, కాంగ్రెస్ అభ్యర్థి ఉస్మాన్ బిన్ మహ్మద్ అల్ హాజ్రి 18,160 ఓట్లు పొందారు. మలక్‌పేట్ నియోజక వర్గంలో ఎంఐఎం అభ్యర్థి అహ్మద్ బిన్ బలాలాకు 55,805 ఓట్లు పోలయ్యాయి. ఇదే సమయంలో కాంగ్రెస్ అభ్యర్థి అక్బర్ 29,699, బీజేపీ అభ్యర్థి సామ సురేందర్ రెడ్డి 23,731, బీఆర్ఎస్ అభ్యర్థి టీ.అజిత్ రెడ్డి 18,646 ఓట్లు సాధించారు. చార్మినార్, బహదూర్‌పురా, చాంద్రాయణ్‌గుట్ట నియో జకవర్గాలలో మాత్రం ఎంఐఎం తన పట్టును నిలబెట్టు కోగా ఎంఐ ఎం బలం, బలహీనత లపై బీజేపీ దృష్టిసారించడం రాబోయే ఎన్నికల లో హైదరాబాద్ పార్లమెంట్ ఫలితం ఎలా ఉండబోతుందనేది అందరిలో ఆసక్తిని కల్గిస్తోంది.

# 22న భారత్ కు మస్క్..



న్యూఢిల్లీ, ఏప్రిల్ 16, భారత్‌లో టెస్లా కార్ల తయారీ ప్లాంటు పెట్టాలన్న ఆ కంపెనీ చైర్మన్ ఎలాన్ మస్క్ కల త్వరలోనే నెరవేరబోతోంది. అనేక ప్రయత్నాల తర్వాత టెస్లాను భారత్‌లోకి అనుమతి లభించింది. ఈమేరకు తుది దశ చర్చలు జరిపేందుకు ఆ సంస్థ చైర్మన్ మస్క్ ఈనెల 22న భారత్‌కు రాబోతున్నారు. ప్రధాని మోదీతో సమావేశమై చర్చించే అవకాశం ఉంది. ఈ సందరభంగా అధికారికంగా తమ కంపెనీ పెట్టుబడుల ప్రణాళిక ప్రకటించే ఛాన్స్ ఉంది. మస్క్ పర్యటనను కంపెనీ ప్రతినిధులు ఇప్పటికే ధ్రువీకరించారు. దేశీయంగా ఎలక్ట్రిక్ వాహనాల తయారీని ప్రోత్సహించేందుకు భారత్ ఇటీవల కొత్త పాలసీని ప్రకటించింది. పాత పాలసీలో సవరణలు చేసింది. ఈ నేపథ్యంలో మస్క్ భారత్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. దీని ప్రకారం భారత్‌లో కనీసం 500 మిలియన్ డాలర్లతో టెస్లా కార్ల తయారీ ప్లాంటు నెలకొల్పే కంపెనీలకు తక్కువ సుంకాలతో దిగుమతి చేసుకునే వెసులుబాటు కల్పించింది. ప్రస్తుతం పూర్తిగా తయారైన కారును దిగుమతి చేసుకుంటే 70 శాతం నుంచి 100 శాతం వరకు కస్టమ్స్ సుంకాలు విధిస్తోంది. ఇదే భారత్‌లోకి టెస్లా ఎంట్రీకి అవరోధంగా మారింది. భారత్ కస్టమ్స్ సుంకాలు తగ్గించాలని విదేశీ కంపెనీలు చాలాకాలంగా భారత్‌పై ఒత్తిడి చేస్తున్నాయి. ఇందులో టెస్లా కూడా ఉంది. ఈ క్రమంలోనే భారత్ దేశీయంగా తయారీతో ముడిపెట్టి పాలసీని సవరించింది. దీంతో భారత్‌లో పెట్టుబడి పెట్టే కంపెనీలకే సుంకంలో తగ్గింపు వర్తించనుంది. తాజాగా సవరించిన పాలసీతోనే మస్క్ భారత్‌కు వస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా ప్రధాని మోదీతో మస్క్ గతేడాది అమెరికాలో చర్చలు జరిపారు. భారత మార్కెట్‌లోకి టెస్లా ఎంట్రీకి సంబంధించి 2024లో తాను వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ క్రమంలో భారత్ పాలసీలో సవరణ చేయడంతో మస్క్ టూర్ ఖరారు అయినట్లు తెలుస్తోంది. 2 లక్షల యూజర్లకు షాక్రపంచంలో అతిపెద్ద సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలలో ఒకటైన ఎక్స్ కార్ప్(ట్విట్టర్) 2 లక్షలకు పైగా భారతీయులకు షాక్ ఇచ్చింది. ప్లాట్ ఫాం అధినేత, టెస్లా సీఈవో అయిన ఎలాన్ మస్క్ భారత్ పర్యటనకు రానున్న నేపథ్యంలో పిల్లలపై లైంగిక దాడులు, అశ్లీలతను, ఉద్రిక్తతలను ప్రోత్సహించే కంటెంట్ కట్టడికి ఎక్స్ చర్యలు మొదలు పెట్టింది. ఈ క్రమంలోనే భారత్‌కు చెందిన 2,12,627 ఎక్స్ ఖాతాలను నెల వ్యవధిలో నిషేధించింది. ఫిబ్రవరి 26 నుంచి ఎక్స్ తన సోషల్ మీడియా ఖాతాలపై దృష్టిపెట్టింది. మార్చి 25 వరకు భారతీయ సైబర్‌స్పేస్‌లో ఉగ్రవాదాన్ని ప్రచారం చేసినందుకు 1,235 ఎక్స్ ఖాతాలను తొలగించినట్లు వెల్లడించింది. 2021 కొత్త ఐటీ నిబంధనలకు కట్టుబడి ఎక్స్ కార్ప్ తన నెలవారీ నివేదికలో ఈమేరకు తెలిపింది. మొత్తంగా ఈ రిపోర్టింగ్ ద్వారా దేశవ్యాప్తంగా 2,13,862 ఖాతాలపై నిషేధం విధించినట్లు ఎక్స్ స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా ఫిబ్రవరి 26 నుంచి మార్చి 25 వరకు భారతీయ ఎక్స్ వినియోగదారుల నుంచి 5,158 ఫిర్యాదులు అందినట్లు ఎక్స్ కార్ప్ తెలిపింది. తమ గ్రీవెన్స్ రెడ్రెసల్ మెకానిజం ద్వారా వీటిని కంపెనీ పరిష్కరించింది. అంతేకాకుండా, ఖాతా సస్పెన్షన్‌లకు వ్యతిరేకంగా అప్పీళ్లకు సంబంధించిన 86 ఫిర్యాదులను కంపెనీ ప్రాసెస్ చేసింది.

## నివేదిత గెలుపు సునాయసం

సికింద్రాబాద్,కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితకు మద్దతుగా బోయిన్ పల్లిలో నిర్వహించిన సమావేశంలో రావుల శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ లాస్య నందిత అకాల మరణంతో ఉప ఎన్నికల్లో వచ్చిన నేపథ్యంలో లాస్య సోదరి నివేదితను కేసీఆర్ అభ్యర్థిగా ప్రకటించారని తెలిపారు. ఎన్నికల బరిలో నిలవడం ఆమెకు ప్రచారంలో అనూహ్య ప్రజాస్పందన లభిస్తుండడం గెలుపు సునాయసమని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వంలో కంటోన్మెంట్ లో ఉచిత మంచినీరు, చెరువుల అభివృద్ధి, సంక్షేమ పథకాలు అనేక అభివృద్ధి పనులు కూడా జరిగాయని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు కంటోన్మెంట్ ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని వెల్లడించారు.

## అతడు మొక్క కాదు.. జిత్తులమారి నక్క : గాదరి కిశోర్ కుమార్ ఫైర్



హైదరాబాద్ : ప్రజలతా పెంచుకున్న సీఎం రేవంత్ రెడ్డిఅనే మొక్కను కొందరు నరకడానికి చూస్తున్నారని అన్న వ్యాఖ్యలపై మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ ఘాటుగా స్పందించారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి రావడానికి అబద్ధాలాడి, పనికిరాని ఉపాయాలు వేసిన జిత్తులమారి నక్క అని ఎద్దేవా చేశారు. అధికారంలోకి రాగానే రుణమాఫీ చేస్తా అన్నాడు. కొన్ని రోజుల తర్వాత లెక్కలు చేస్తున్నాం టైం కావాలి అన్నాడు. మళ్లీ కొన్ని రోజుల తర్వాత ఎన్నికల కోడ్ అన్నాడు. ఇప్పుడు ఆగస్టు 15న చేస్తానని అంటున్నాడు, అప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ వస్తే అప్పుడు చెయ్యడని విమర్శించారు. ఒకసారేమో రేవంత్ రెడ్డి నేను పేదవాడిని అని అంటాడు. ఇంకోసారి మా అయ్యా పోలీస్ పటేల్, మా ఇంటి ముందు నుంచి ఎవరు చెప్పులు వేసుకొని కూడా నడువరి అంటాడు. రేవంత్ రెడ్డి ఇంతకీ నువ్వు ఏంది నీకైనా క్లారిటీ ఉందా? అని సూటిగా ప్రశ్నించారు.

## డిసెంబర్ నాటికి అయోధ్య గ్రాండ్ రామాలయం పూర్తి : నిర్మాణ కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రా



ఈ ఏడాది డిసెంబర్ నాటికి అయోధ్య రామాలయ నిర్మాణ పనులు పూర్తి చేయనున్నట్లు రామ మందిరం నిర్మాణ కమిటీ ప్రకటించింది. నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా ఆధ్వర్యంలో రామనవమి ఉత్సవాల సన్నాక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ పనులపై ఆయన సమీక్షించారు. ఇప్పటికే గర్భగుడి ఆలయ పనులు పూర్తికావడంతో బాల రాముడిని ప్రతిష్ఠించగా.. దర్శనాలు కొనసాగుతున్నాయి. ఆలయంలో మిగతా పనులు శరవేగంగా సాగుతుండగా పనులను పరిశీలించారు. ప్రధాన ఆలయ ప్రాకార నిర్మాణానికి రాయి అవసరమని చెప్పారు. ఈ రాళ్లను చెక్కుతున్నారన్నారు. భక్తుల ఫెసిలిటీ సెంటర్ పనులు త్వరలోనే పూర్తవుతాయన్నారు. డిసెంబర్ 2024 నాటికి ఆలయ పనులు పూర్తవుతాయి. జనవరి 2025 నుంచి ఆలయం మొత్తం అందుబాటులోకి రానున్నాయి. రామ నవమి తర్వాత ఆలయం పూర్తయ్యే వరకు సాధారణ భక్తుల దర్శనాలను నిలిపివేస్తారని వస్తున్న వార్తలను ట్రస్ట్ తోసిపుచ్చింది. ఎట్టి పరిస్థితుల్లోనూ దర్శనాలను నిలిపివేయమని స్పష్టం చేసింది. భక్తులకు సాధారణ పద్ధతిలోనే దర్శనాలు కొనసాగుతాయని పేర్కొంది. రామనవమి రోజున మధ్యాహ్నం 12.16 గంటలకు సూర్య కిరణాలు రామ్‌లల్లా నుదుటన తిలకంగా నాలుగు నుంచి ఐదు నిమిషాల వరకు కనిపిస్తాయని నృపేంద్ర మిశ్రా తెలిపారు. అలాగే ఉదయం 3.30 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు రామ్‌లల్లా దర్శనాలు కొనసాగనున్నాయి. రామనవమి సందర్భంగా 3.30 గంటలకు బ్రహ్మ ముహూర్తంలో మేల్కొలిపి.. మంగళహారతి, అభిషేకంతో పాటు దర్శనాలు కొనసాగుతాయని రామజన్మభూమి క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ తెలిపారు.

## ఆపరేషన్ ఆకర్ష్.. కు హస్తం

హైదరాబాద్, ఏప్రిల్ 16, (న్యూస్ పల్స్)పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పార్టీలో చేరికలపై కాంగ్రెస్ అధిష్టానం దృష్టిసారించింది. అన్ని జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమైన నేతలను పార్టీలోకి ఆహ్వానించాలని పార్టీ నేతలు నిర్ణయించారు. కొన్నిచోట్ల కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు బీఆర్ఎస్ నేతలు సిద్ధంగా ఉన్నారు. అయితే, జిల్లాలోని కాంగ్రెస్ ముఖ్యనేతలు అడ్డుపడుతున్నారు. అదిలాబాద్ జిల్లాలో మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అరవింద్ రెడ్డి చేరికను స్థానిక నేతలు అడ్డుకుంటున్నారు. ఖమ్మం జిల్లాలో మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ చేరికకు స్థానిక పార్టీ నేతలు అడ్డుపడుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు హైదరాబాద్ లో సంగిశెట్టి జగదీశ్, రంగారెడ్డి జిల్లాలో దండం రామ్ రెడ్డి వంటి నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. పలు జిల్లాల్లో ఇతర పార్టీలకు చెందిన నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముందు వస్తున్నప్పటికీ స్థానిక ముఖ్యనేతలు అడ్డు చెబుతుండటంతో వారి చేరికలు వాయిదా పడుతూ వస్తున్నాయి. తాజాగా అన్ని స్థాయిల్లో నేతలను పార్టీలో చేర్చుకోవాలని కేసీ వేణుగోపాల్ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు వస్తున్న నేతలకు అడ్డుచెప్తే బీజేపీలోకి వెళ్లే అవకాశం ఉందని, ఆ అవకాశం ఇవ్వకుండా కాంగ్రెస్ లో చేరేందుకు ఆసక్తి చూపుతున్న వారిని పార్టీలోకి ఆహ్వానించాలని పార్టీ నేతలకు వేణుగోపాల్ సూచించారు. దీంతో ఇన్నాళ్లు కాంగ్రెస్ పార్టీలో చేరాలని ప్రయత్నిస్తున్న నేతలకు లైన్ క్లియర్ అయినట్లయింది. పార్లమెంట్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సీఎం రేవంత్‌రెడ్డి.. మెజార్టీ సీట్లు గెలుచుకోవాలని పట్టుదలతో ఉన్నారు. అభ్యర్థుల ఎంపిక.. ప్రచారం వ్యూహం అంత బానే ఉన్నా.. సర్వే రిపోర్టులు మాత్రం కాస్త తేడా కొడుతున్నట్లు తెలుస్తోంది. అభ్యర్థుల ఎంపికలో క్యాస్ట్ ఈక్వేషన్‌పై పార్టీ నేతల నుంచి అసంతృప్తి వ్యక్తమవుతోంది. దీంతో సీఎం రేవంత్ రెడ్డి అలర్ట్ అయ్యారు. పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నారు. మూడు ఎస్సీ రిజర్వ్ సీట్లలో రెండు మాల సామాజిక వర్గానికి, మరొకటి మాదిగ ఉపకులానికి దక్కడంతో.. సొంత పార్టీ నేతలు మోత్కుపల్లి నర్సింహులు పిడమర్తి రవి వంటి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మందకృష్ణ మాదిగ అయితే మాదిగలకు కాంగ్రెస్ వ్యతిరేకం అంటూ తూర్పారబట్టారు.

# వైభవంగా రేణుక మాతా అభిషేకం

**తృతీయ వార్షికోత్సవం 16వ మంగళవారం అభిషేక,అలంకరణ**

**రేణుక మాతను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాలనిస్తాయి**





నర్సాపూర్ (ప్రస్థానం న్యూస్)రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలతో అందరు చల్లగా ఉండాలని రాచర్ల సంధ్య ప్రవీణ్,పాల్వంచ అరుణ కృష్ణ గౌడ్ ( ఎంపిటిసి) హన్ మాన్ సింగ్ దంపతులు కోరుకున్నారు . అమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాలనిస్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము 16వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో రాచర్ల సంధ్య ప్రవీణ్ పఠాన్ చెరువు, పాల్వంచ అరుణ కృష్ణ గౌడ్( ఎంపీటీసీ ) హనుమాన్ సింగ్ కూకట్ పల్లి దంపతులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేకం,అలంకరణ,అర్చన కార్యక్రమం చల్లూరి కృష్ణ శర్మ సాగరికల మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మి నర్సింలు, సూపర్డెంట్ విట్టల్ నాయక్, ఏపీఓ మైపాల్ రెడ్డి,రామకృష్ణ గౌడ్, దుర్గా గౌడ్, సంగమేశ్వర్, ప్రభాకర్,దేవన్నగారి శేఖర్, కృష్ణమూర్తి, భాస్కర్ ,మాజీ ఉప సర్పంచ్ చెన్నయ్య, మహేశ్వర్ రెడ్డి,రామాగౌడ్,పాపగౌడ్, లక్ష్మినారాయణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,అరుణ్ గౌడ్, చక్రదర్ గౌడ్ ,కిష్టయ్య, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# కార్యకర్తల సమన్వయ సమావేశంలో మల్లారెడ్డి





శ్రీ ప్రస్థానం మేడ్చల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : లోక్ సభ మరియు కంటోన్మెంట్ నియోజకవర్గం అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధి లోని కంటోన్మెంట్ నియోజకవర్గం బోయినపల్లి మల్లారెడ్డి గార్డెన్ లో కంటోన్మెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమన్వయ సమావేశంలో పాల్గొనడం జరిగింది.అంతకు ముందు దివంగత నేతలు సాయన్న, లాస్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఇంచార్జ్ శ్రీధర్ రెడ్డి.బీఆర్ ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి లక్ష్మ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కంటోన్మెంట్ నియోజకవర్గం అభ్యర్థి నివేదిత, మాజీ బోర్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంజీర పాయల్లో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

నర్సాపూర్ (ప్రస్థానం న్యూస్)కొల్చారం మండలం పోతాన్ శెట్టిపల్లి గ్రామ శివారులోని టేకులగడ్డ మంజీరా పాయలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమయింది. మృతదేహం కుళ్లిపోయి నీటిపై తేలుతూ కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై మహమ్మద్ గౌస్ ఘటన స్థలానికి చేరుకొని నీటిలోని మృతదేహాన్ని బయటకు తీసి పంచనామ నిర్వహించి కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎస్ఐ గౌస్ తెలిపారు.



# స్వార్థం రాజకీయాల కోసం పార్టీని వీడి వెళ్లారు

**:- ఎమ్మెల్యే సునీత రెడ్డి?**

**స్వార్థ రాజకీయాలు చేసే వారి వల్ల పార్టీకి నష్టమేమీ లేదు?**

**పార్టీ కోసం పనిచేసే నిజమైన కార్యకర్తలేవరు పార్టీని విడలేరు?**

**ఎమ్మెల్యే సుడిత లక్ష్మారెడ్డి**

నర్సాపూర్ (ప్రస్థానం న్యూస్)బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారి వల్ల పార్టీకి వచ్చిన నష్టం ఏమీ లేదని విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. స్వార్థం కోసం, కాంట్రాక్టుల కోసం, మట్టి దందా చేసేవారు మాత్రమే బిఆర్ఎస్ పార్టీని విడిచి ప్రతి గ్రామం నుండి ఇద్దరు ముగ్గురు వెళ్లారని వారు పోతే పార్టీకి వచ్చే నష్టమేమి లేదని, బిఆర్ఎస్ పార్టీ నిజమైన కార్యకర్తలు ఎవరు పార్టీని వీడలేదని నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి తెలిపారు. రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల రిత్య పార్టీలు మారేవారు చాలామంది ఉంటారు వారి అవసరాల కోసం రాజకీయ ప్రయోజనాల కోసం పార్టీలు మారుతున్నారని ఆమె



స్పష్టం చేశారు. మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తానని పార్టీకి నష్టం కలిగించే పనులు చేయబోనని, కొంతమంది స్వలాభం కోసం పార్టీలు మార్చే వారికి ప్రజలే తగిన బుద్ధి చెప్పే సమయం ఉందన్నారు. మంగళవారం రోజు జరిగే విజయ సంకల్ప సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొంటారని, ఉమ్మడి మెదక్ జిల్లాలోని రెండు పార్లమెంటు నియోజకవర్గలకు సంబంధించిన ఎంపీ అభ్యర్థుల విజయం కోసం కేసీఆర్ మాట్లాడుతారని, అభ్యర్థుల విజయం కోసం కార్యకర్తలను సిద్ధం చేస్తారని నర్సాపూర్ నియోజకవర్గం నుండి 25 వేల మంది కార్యకర్తలు పార్టీ నాయకులు ఈ సభలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ కు వ్యతిరేకత వల్ల కొంత నష్టపోయిన మాట వాస్తవమే, ఎలక్షన్లో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు గాలికి వదిలేశారు రైతు బీమా ఇవ్వలేదు, రైతుకు రుణమాఫీ ఇప్పటివరకు చేయలేదు, ఆరు గ్యారంటీల పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని, రైతుల పంటలు ఒక పక్కన ఎండిపోతుంటే ఇప్పటివరకు కాంగ్రెస్ నాయకులు గానీ నియోజకవర్గ ఇన్చార్జిలు గాని ఆ పక్కన వెళ్లి పంటలను చూసిన పాపాన పోలేరని , పంట నష్టం జరిగిన రైతుకు ఎకరాకు 25000 ఇవ్వాలని, వరి ధాన్యానికి 500 బోనస్ ఇవ్వాలని సునీతా లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ ,నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్,దుర్గాప్ప గారి సత్యం గౌడ్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో హిందుత్వ ఎజెండా






**హిందుత్వకు అనుకూలమన్న భరోసా**

**రాహుల్,ప్రియాంకలు హిందుత్వ అనుకూల ధోరణి**

న్యూఢిల్లీ,ఏప్రిల్16: త్వరలో జరిగే కొన్ని రాష్ట్రాల ఎన్నికలతో పాటు, 2024లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించాలంటే ఏఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీని హిందుత్వ అనుకూలవాదిగా సిద్ధం చేయాలని కాంగ్రెస్ ప్లాన్ వేస్తోంది. మోడీని ఢీకొనాలంటే అధికశాంత ఉన్న హిందువుల ఓట్లు ఆకట్టుకోవాలి. అందుకే ఇటీవల హిందూ అనుకూల విషయాల్లో కొంత సానుకూలంగా వ్యవహరిస్తున్నారు. రాహుల్ హిందుత్వవాది అనిపించుకోవాలని పక్కాగా ప్లాన్ వేసినట్లు కాంగ్రెస్ నేతల ద్వారా వెల్లడవుతోంది. ఆలయాలకు వెళ్లడం, పూజలు చేయడం పెద్దపెద్ద బొట్లు పెట్టుకోవడం వంటివన్నీ అన్నా చెల్లెళ్లు చేస్తున్నారు. ఇటీవల ఫలితాలను బేరీజు వేసుకున్నాక కొంత హిందుత్వ విషయంలో రాహుల్ కూడా ఆలోచన చేస్తున్నట్లుగా క్షేత్రస్థాయికి సమాచారం చేరవేస్తున్నారు. బిజెపిని ఢీకొని అధికారంలోకి రావాలంటే జాతరల్లో ఓట్లను పట్టాలని చూస్తున్నారు. హిందుత్వ ఓట్లు నిజంగానే గంపగుత్తగా బిజెపికి పడివుంటే ఈ దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉండేది కాదు. కానీ ముస్లిం సంతుష్టీకరణపై మాత్రం హిందువుల్లో కాంగ్రెస్ పట్ల వ్యతిరేకత ఉంది. కాంగ్రెస్ హయాంలో అనేక సందర్భాల్లో ముస్లింల కోసం గీతదాటింది. ఎన్నికల సంవత్సరం ప్రారంభం కావడంతో నేపథ్యంలో బిజెపిని మించి హిందుత్వాన్ని ప్రదర్శించాలని కాంగ్రెస్‌లోని ఓ వర్గం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే రాహుల్‌ను మోడీని మించిన హిందుత్వవాదిగా తయారు చేయాలని చూస్తున్నారు. ఇదిసానుకూల ఫలితం ఇస్తుందా లేదా అన్నది చూడాలి. నిజానికి దేశానికి ఇప్పుడు ఏం కావాలి... మనం ఏం తప్పులు చేశాం... ఏం చేయలేకపోయాం... గతంలో పదేళ్లు ప్రజలు అధికారం కట్టబెడితే ఎందుకు దేశాన్ని సక్రమంగా పాలించలేక పోయాం అన్న ఆత్మపరిశీలనతో ముందుకు వెళితే తప్ప కాంగ్రెస్ మనుగడ సాధించడం కష్టం. కేవలం గుళ్లుగోపురాలు తిరిగితే ప్రజలు ఓట్లు వేస్తారనుకుంటే పొరపాటు. అలా అనుకుంటే దివంగత పివి నరసింహారావు హయాంలో అయోధ్యలో వివాదాస్పద మసీదు కూల్చివేత తరవాత కాంగ్రెస్ ఓటమి పాలయ్యింది. హిందువులు ఈ విషయంలో పివిని ఆదర్శంగా తీసుకుని, హిందువులకు అతనే ప్రతినిధి అని అనుకుని ఉంటే భారీ మెజార్టీతో మళ్లీ గెలిపించే వారు. కానీ అలా జరగలేదు. దేశంలో బీజేపీ క్రమక్రమంగా ఎదుగుతున్న వైనాన్ని మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు గమనించినందువల్లనే బాబ్రీ మసీదు కూల్చివేత సమయంలో ఉదాసీనతతో వ్యవహరించారని, ఆయన వల్లే మైనారిటీలు దూరం అయ్యారని కాంగ్రెస్‌లో ఒక వర్గం ఆనాడు భావించింది. అందుకే తరవాత పివిని దూరం పెడుతూ వచ్చారు. అర్జున్ సింగ్ వంటి నేతలు పి.వి. నరసింహారావు అనుసరించిన హిందుత్వ విధానాలపై లేఖాస్త్రాలు సంధించి ఇరుకున పెడుతూ ఉండేవారు. మాధవరావు సింధియా, చిదంబరం తదితర నేతలు పివిని తక్కువ చేసి చూశారు. పి.వి. హయాంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా ఉన్న గాడ్గిల్ కాంగ్రెస్ రోజురోజుకూ క్షీణించిపోవడానికి కారణం ముస్లింలను బుజ్జగించే ప్రయత్నాలు చేయడమేనని చెప్పేవారు. సోనియా హయంలో రెండు పర్యాయాలు అధికారం అనుభవించాక ఇంతగా దిగజారి పోవడం ఇదే ప్రథమం. అందుకే కొందరు రాహుల్‌ను హిందూ ప్రతినిధిగా ప్రజలు గుర్తించేలా చేయాలని తపాత్రయపడుతున్నట్లుగా ఉంది. సోనియా స్వతహాగా క్రిష్టియన్ కావడం, విదేశీ వనిత కావడం వల్ల ఇంతకాలం ఆమె హిందుత్వను అంగీకరించి ఉండకపోయి ఉంటారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏం చేస్తుంది.. ఏం చేయలేక పోయాం అన్న సిద్దాంతాన్ని పక్కన పెట్టి ముందుకు వెళ్లడం అన్నది సైద్ధాంతిక దిగజారుడు తనంగానే చూడాలి. 2014లో నరేంద్ర మోదీ హయాంలో బీజేపీ ప్రభంజనం వీచిన తర్వాత నుంచీ కాంగ్రెస్‌లో ఈ మేరకు అంతర్మథనం ప్రారంభమైనట్లు సంకేతాలు కనపడుతు న్నాయి. అప్పటివరకూ మైనారిటీల మద్దతు పొందేందుకు ఎటువంటి చర్యకైనా పూనుకునే దిగ్విజయ్ సింగ్ వంటి కాంగ్రెస్ నేతల వల్ల తమకు నష్టమే కాని లాభం లేదని కాంగ్రెస్ అధిష్ఠానం భావించే స్థితికి చేరుకుంది. ఈ క్రమంలో ఇటీవల మేనిఫెస్టో కూడా ఆకర్శణీయంగా తయారు చేశారు.

# స్వశక్తితో ఉన్నత శిఖరాలకు ఎదిగి పలువురికి మార్గదర్శకంగా నిలిచిన మహా మనిషి మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్



**-నేడు ఆయన వర్ధంతి**

వృత్తి రీత్యా, వ్యక్తిత్వ రీత్యా, సంస్కార రీత్యా సర్వేపల్లి మహోన్నతుడు. పువ్వు పుట్టగానే పరిమళిస్తుందన్నట్టు చిన్నతనం నుంచి అసాధారణ ప్రజ్ఞా పాటవాలను ప్రదర్శించిన డాక్టర్ సర్వేపల్లి.. స్వశక్తితో ఉన్నత శిఖరాలకు ఎదిగి పలువురికి మార్గదర్శకంగా, తన వృత్తి ధర్మానికి మకుటంగా వెలిగారు. గురువులకే గురువుగా ఉపాధ్యాయవృత్తికే ఆదర్శంగా నిలిచారు ఆయన..సర్వేపల్లి రాధాకృష్ణన్ సెప్టెంబర్ 5, 1888 జన్మించి? ఏప్రిల్ 17, 1975 మరణించారు. భారతదేశపు మొట్టమొదటి ఉపరాష్ట్రపతి మరియు రెండవ రాష్ట్రపతి కూడా. అంతేకాదు భారతీయ తాత్వికచింతనలో పాశ్చాత్య తత్వాన్ని ప్రవేశ పెట్టినాడని ప్రతీతి. రెండు పర్యాయాలు ఉపరాష్ట్రపతి పదవి చేపట్టి, తరువాత రాష్ట్రపతిగా ఒక పర్యాయం పదవిని చేపట్టి, భారతదేశపు అత్యంత క్లిష్టకాలంలో(చైనా, పాకిస్తానులతో యుద్ధ సమయం) ప్రధానులకు మార్గనిర్దేశం చేశారు.సర్వేపల్లి రాధాకృష్ణన్ 5-9-1888న మద్రాసుకు ఈశాన్యంగా 64 కి.మీల దూరమున ఉన్న తిరుత్తణిలో సర్వేపల్లి వీరస్వామి, సీతమ్మ దంపతులకు జన్మించాడు. వారి మాతృభాష తెలుగు. సర్వేపల్లి బాల్యము, విద్యాభ్యాసము ఎక్కువగా తిరుత్తణి మరియు తిరుపతిలోనే గడిచిపోయాయి. ప్రాథమిక విద్య తిరుత్తణిలో సాగింది. తిరుపతి, నెల్లూరు, మద్రాసు క్రిస్టియన్ కాలేజీ మున్నగుచోట్ల చదివి ఎం.ఏ పట్టా పొందాడు. బాల్యం నుండి అసాధారణమైన తెలివితేటలు కలవాడాయాన. 1906లో 18 సంవత్సరాల చిరుప్రాయంలో శివకామమ్మతో వివాహము జరిగింది. వీరికి ఐదుగురు కూతుళ్ళు, ఒక కుమారుడు కలిగారు.వీళ్లది చాలాపేద కుటుంబం. ఉన్నత విద్య చదివించే స్తోమత లేదని తండ్రి వీరాస్వామి కొడుకును పూజారిగా చేయమన్నారు. కానీ రాధాకృష్ణన్‌కు చదువంటే ప్రాణం. అందుకే ఉన్నత పాఠశాల చదువుకోసం తిరుపతిలోని మిషనరీ పాఠశాలలో చేరారు. ఇక అప్పటినుంచీ ఈయన చదువంతా ఉపకారవేతనాలతోనే సాగిపోయింది. భోజనం చేసేందుకు అరిటాకు కూడా కొనలేని పరిస్థితుల్లో ఆయన నేలను శుభ్రపరచుకొని భోజనం చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి.మద్రాసు క్రిస్టియన్ కళాశాలలో తత్వశాస్త్రంలో ఎమ్మే పూర్తిచేసిన రాధాకృష్ణన్ ఇరవై ఏళ్ల వయసులోనే మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో బోధకుడిగా చేరారు. ఆయన పాఠం చెప్పే తీరు విద్యార్థుల్లో ఎంతో ఆసక్తి కలిగించేది. ఆయన రోజులో 12 గంటలపాటు పుస్తకాలు చదువుతూనే ఉండేవారు. ఎన్నో విలువైన వ్యాసాలు, పరిశోధన పత్రాలను రాసేవారు. రాధాకృష్ణన్ మైసూర్ విశ్వవిద్యాలయం, కోల్‌కతా విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్ పదవులు చేపట్టడమే కాదు, ఆంధ్రా యూనివర్సిటీ, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయాల్లో ఉపకులపతి (వైస్‌ఛాన్సలర్) గా పనిచేశారు. రష్యాలో భారత రాయబారిగా కూడా పనిచేశారు.ఆయన రాసిన 'ఇండియన్ ఫిలాసఫీ' పుస్తకం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ప్రత్యేక ఆహ్వానంపై ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ప్రసంగించారు. 'యూనివర్సిటీ ఎడ్యుకేషన్ కమిషన్'లో సభ్యుడిగా ఉండి మన విద్యా వ్యవస్థ అభివృద్ధికి ఎన్నో విలువైన సలహాలు, సూచనలు ఇచ్చారు రాధాకృష్ణన్.1952లో మన మొదటి ఉపరాష్ట్రపతిగా, 1962లో భారత రెండో రాష్ట్రపతిగా అత్యున్నత పదవులు చేపట్టారు.

# కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పట్నం సునీత మహేందర్ రెడ్డి.





శ్రీ ప్రస్థానం మల్కాజ్గిరి జిల్లా : మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాల్లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి.ఈ సమావేశంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి మల్కాజ్గిరి పార్లమెంటు ఎన్నికల ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూన శ్రీశైలంగౌడ్ కుత్బుల్లాపూర్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శోభారాణి టీపీసీసీ సెక్రెటరీ జోష్నా శివారెడ్డి, భూపతి రెడ్డి. ప్రతాప్ గౌడ్. పున్నారెడ్డి ఏ బ్లాక్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మేడ్చల్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్ లక్ష్మి మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుల అంజలి యాదవ్ జేమ్స్ విశాల్ సంతోష్ గుప్తా డివిజన్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమలానికి దూరమవుతున్న నేతలు

మెదక్, ఏప్రిల్ 16, బీజేపీలో నేతలు ఒక్కొక్కరుగా చేజారుతున్నారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో బరిలో నిలిచిన దాదాపు పది మంది ఎమ్మెల్యే అభ్యర్థులు పార్టీని వీడారు. త్వరలోనే మరికొందరు నేతలు పార్టీని వీడుతారనే ప్రచారం జరుగుతోంది. పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ అంశం శ్రేణులను కలవరపెడుతోంది. రోజురోజుకూ బలహీనమవుతుండటంతో రాష్ట్ర నాయకత్వం ఫోకస్ పెట్టింది. నేతలు చేజారకుండా ఉండేలా ప్రయత్నాలు చేస్తోంది. బీజేపీ నేతలు సమయం చూసి ఒక్కొక్కరుగా పార్టీ మారుతుండటంతో చాపకింద నీరులా పార్టీ పరిస్థితి తయారైందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. అదే ఒక్కసారిగా వెళ్తే బీజేపీ అలర్ట్ అయ్యే అవకాశాలున్న నేపథ్యంలో హస్తం పార్టీ సైతం ఆచితూచి ఒక్కొక్కరిని పార్టీలోకి లాగుతోంది.అసెంబ్లీ ఎన్నికల తర్వాత దాదాపు పది మంది అభ్యర్థులు బీజేపీకి గుడ్ బై చెప్పారు. అందులో ప్రధానంగా కూన శ్రీశైలం గౌడ్, పులిమామిడి రాజు, ఆరెపల్లి మోహన్, శ్రీగణేశ్, రవీంద్ర నాయక్, చలమల కృష్ణారెడ్డి, బాబు మోహన్, రథన్ పాండురంగారెడ్డి, జలంధర్ రెడ్డి, మిథున్ రెడ్డి ఉన్నారు. కాగా పార్టీలో కీలకంగా వ్యవహరించిన మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి సైతం పార్టీకి గుడ్ బై చెప్పారు. ఆయన వెళ్లాక ఆయన తనయుడు మిథున్ రెడ్డి, రథన్ పాండురంగారెడ్డి, జలంధర్ రెడ్డిని తనవెంట తీసుకెళ్లారు. ఇతర నేతలను కాంగ్రెస్‌లోకి లాక్కెళ్లి పాలమూరు లోక్‌సభలో బీజేపీలో కీలక నేతలు లేకుండా డీకే అరుణను ఒంటరిని చేయాలని ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ ఎన్నికల్లో తనను ఎలా అయినా ఓడించాలని జితేందర్ రెడ్డి భావిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి సొంత జిల్లా కావడంతో డీకే అరుణకు చెక్ పెడితే కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు సునాయసమని భావిస్తున్నారు.పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా తెలంగాణలో కమలం పార్టీ కనీసం 12 స్థానాల్లో గెలవాలనే లక్ష్యంతో వెళ్తోంది. ఈ తరుణంలో ఒక్కో నేత పార్టీకి గుడ్ బై చెబుతుండటంతో సమస్యగా మారింది. రాష్ట్ర నాయకత్వం పార్టీలో అసంతృప్తులెవరైనా ఉన్నారా? అనే ఆరా తీస్తోంది. చేజారకుండా ప్లాన్ చేస్తోంది. ఇప్పటికే నేతల మధ్య సమన్వయం కోసం కమిటీలు వేశారు. అసంతృప్తులను బుజ్జగించేందుకు నేతలు రంగంలోకి దిగారు. అయినా ఎలాంటి సత్ఫలితాలు ఇవ్వలేదని తెలుస్తోంది. ఇప్పటికే కూన శ్రీశైలం గౌడ్ పార్టీ వీడారు. ఆయన తర్వాత ఇంకొందరు నేతలు పార్టీ వీడుతారనే ప్రచారం జరుగుతోంది. మరి పార్టీ నుంచి నేతలు ఒక్కొక్కరుగా చేజారకుండా ఉండేందుకు రాష్ట్ర నాయకత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది చూడాలి.

# 21 లక్షల మందికి గ్యాస్ సబ్సిడీ

హైదరాబాద్, ఏప్రిల్ 16, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్యాస్ సబ్సిడీకి సంబంధించిన వివరాలను వెల్లడించింది మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నట్లు ఫిబ్రవరి 27న ప్రకటించిన విషయం తెలిసిందే. అర్హులైన వారి నుంచి ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తులు స్వీకరించారు. అయితే ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు 18 లక్షల మంది లబ్ధి పొందారు. ఇప్పటి వరకు 21 లక్షల మంది గ్యాస్ సిలిండర్లు తీసుకున్నారు.2023 ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల హామీ ఇచ్చింది. తాము అధికారంలోకి వచ్చాక 100 రోజుల్లో 6 గ్యారెంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారెంటీల్లో ఒకటైన మహాలక్ష్మీ పథకాన్ని ప్రారంభించారు. ఈగ్యారెంటీలో రెండు హామీలు ఉన్నాయి. వీటిలో ఒకటి ఉచిత బస్సు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే ఉచిత బస్సును ప్రారంభించారు. దీనిలో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన యువతులు, మహిళలు ఆధార్ కార్డు చూపిస్తు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు.ఇదే మహాలక్ష్మీ పథకంలో రెండో హామీ రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం. దీనిని ఫిబ్రవరి 27న ప్రారంభించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJETHA PRINTERS,H. NO: 46/801BHUDHAWARPETA, KURNOOL DIST,-518001, ANDHRA PRADESH, INDIA . PUBLISHED AT. H.NO 43/217A, NR PETA, KURNOOL DIST, ANDHRA PRADESH, INDIA. EDITOR PERUMALLA CHENNAKESHAVULU RNI NO: APTEL 2020/80757






# ఈ మలయాళం సినిమాలు హిట్టే కానీ..

మలయాళం సినీ ఇండస్ట్రీలో ఇప్పటి వరకు ఎన్నడూ లేనంతగా అక్కడి సినిమాలు బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తున్నాయి. 2024లో నాలుగు నెలలు కూడా ఇంకా పూర్తి కాలేదు. అప్పుడే పలు మాలీవుడ్ సినిమాలు ఓ రేంజ్ వసూళ్లు రాబట్టాయి. ఇటీవల రిలీజైన స్టార్ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ది గోట్ లైఫ్ అత్యంత వేగంగా రూ.100 కోట్లు వసూలు చేసిన మాలీవుడ్ మూవీగా రికార్డు క్రియేట్ చేసింది.పృథ్వీరాజ్ సుకుమారన్ హీరోగా డైరెక్టర్ బ్లెస్సీ తెరకెక్కించిన ఆడుజీవితం- ది గోట్ లైఫ్ ఇటీవల విడుదలైన విషయం తెలిసిందే. కేవలం ఎనిమిది రోజుల్లోనే కేరళలో రూ.100 కోట్లు వసూలు చేసింది. మోహన్ లాల్ లూసిఫర్ మూవీ రికార్డు బ్రేక్ చేసింది. సర్వైవల్ థ్రిల్లర్ మంజుమ్మల్ బాయ్స్.. చిన్న సినిమాగా విడుదలై బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. రూ.20 కోట్లతో తెరకెక్కిన ఈ సినిమా.. రూ.250 కోట్ల వైపు అడుగులేస్తోంది.ఇక హైదరాబాద్ బ్యాక్ డ్రాప్ తో తెరకెక్కిన ప్రేమలు రూ.140 కోట్లకు పైగా వసూలు చేసింది. మమ్ముట్టి భ్రమయుగం రూ.75 కోట్లు రాబట్టగా.. టొవినో థామస్ అన్వేషిప్పన్ కొండెతుమ్ రూ.50 కోట్లు వసూలు చేసింది. ఇటీవల రిలీజైన ఆవేశం, వర్షంగల్కు శేషం సినిమాలు కూడా పాజిటివ్ టాక్ తో దూసుకుపోతున్నాయి. అలా ఇప్పటికి వరకు 2024లో మలయాళం ఇండస్ట్రీ బాక్సాఫీస్ వద్ద రూ.750 కోట్లకు పైగా వసూలు చేసింది.ప్రస్తుతం మాలీవుడ్ ఇండస్ట్రీ కోసమే అంతా మాట్లాడుకుంటున్నారు. ఒకే భాషలో నాలుగు సినిమాలు వరుసగా బ్లాక్ బస్టర్లు కావడం అరుదైన ఘనత అని సినీ ప్రియులు చెబుతున్నారు. మాలీవుడ్ లోనే కాకుండా దేశవ్యాప్తంగా అక్కడి సినిమాలకు ఆదరణ దక్కుతుందని అంటున్నారు. అయితే బాలీవుడ్, టాలీవుడ్ కన్నా మాలీవుడ్ ప్రస్తుతం ఫుల్ జోష్ లో దూసుకుపోతుందని కామెంట్లు పెడుతున్నారు.అయితే మాలీవుడ్ సూపర్ హిట్ సినిమాలు తెలుగులోకి వరుసగా డబ్ అవుతున్న విషయం తెలిసిందే. భ్రమయుగం, ప్రేమలు, మంజుమ్మల్ బాయ్స్, ఆడుజీవితం సినిమాలు టాలీవుడ్ ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. తెలుగుతో పాటు మిగతా భాషల్లో కూడా రిలీజ్ అవుతున్నాయి. అయితే పలు సినిమాలు మలయాళంలో మంచి వసూళ్లు రాబడుతున్నా.. మిగతా భాషల్లో మాత్రం పెద్దగా వసూలు చేయడం లేదు.ఈ రోజుల్లో కన్నడ తమిళ సినిమాలు మిగతా భాషల్లో సైతం సాలిడ్ కలెక్షన్స్ రాబడుతున్నాయి. లోకల్ కంటెంట్ ను పాన్ ఇండియా కంటెంట్ గా ప్రజెంట్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. కానీ మలయాళం సినిమాలు మాత్రం ఇంకా పాన్ ఇండియా రేంజ్ లో క్లిక్ కావడం లేదు. ఆరంభంలో ఉన్న దూకుడు తర్వాత ఉండడం లేదు. దీంతో ఆయా భాషల మేకర్స్ కు పెద్దగా లాభాలు రావడం లేదని టాక్. మరి ఫ్యూచర్ లో ఏం జరుగుతుందో చూడాలి.




# ఆరేళ్ల కి మేడంకు ఆ అవకాశం..!

టాలీవుడ్ ప్రేక్షకులకు భీమ్లా నాయక్, బింబిసార, విరూపాక్ష సినిమాలతో దగ్గరైన మలయాళి ముద్దుగుమ్మ సంయుక్త మీనన్. ధనుష్ తో కలిసి తమిళంలో ఈ అమ్మడు చేసిన సార్ సినిమాలో మేడం గా నటించి మెప్పించింది. తెలుగు సినిమాలకు సరిగ్గా సెట్ అయ్యే పర్సనాలిటీ మరియు బాడీ లాంగ్వేజ్ అంటూ విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది.ఆ మధ్య బ్యాక్ టు బ్యాక్ ఈ అమ్మడి సినిమాలు వచ్చాయి. మధ్యలో చిన్న గ్యాప్ వచ్చింది. ఇప్పుడు మళ్లీ తెలుగు లో వరుసగా సినిమాలు చేస్తోంది. శర్వానంద్ తో కలిసి ఒక సినిమాను చేస్తున్న ఈ అమ్మడు మరో వైపు నిఖిల్ తో కూడా ఒక సినిమాకు కమిట్ అయ్యింది.ఇక తమిళంలో ఈ అమ్మడి జోరు



కంటిన్యూ అవుతూనే ఉంది. అక్కడ వివిధ దశల్లో మూడు నాలుగు సినిమాలు చేతిలో ఉన్నాయట. ఈ అమ్మడు మలయాళ సినిమాలతో ఆరు ఏళ్ల క్రితం ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. ఇన్నాళ్లు సౌత్ లో మాత్రమే ఈ అమ్మడి సందడి కొనసాగింది.ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ఆరు సంవత్సరాల తర్వాత ఈ మేడం కి బాలీవుడ్ నుంచి పిలుపు వచ్చింది. చాలా మంది సౌత్ హీరోయిన్స్ బాలీవుడ్ లో సినిమా ఆఫర్ల కోసం తీవ్రంగా ప్రయత్నిస్తూ ఉంటారు. కానీ ఈ అమ్మడు పెద్దగా కష్టపడకుండానే హిందీ సినిమా ఆఫర్ వచ్చిందని సమాచారం అందుతోంది.ప్రముఖ బాలీవుడ్ యంగ్ హీరో సినిమాలో హీరోయిన్ పాత్ర కోసం సంయుక్త మీనన్ ను సంప్రదించడం జరిగింది. ఈమె ఓకే చెప్పడంతో వెంటనే లుక్ టెస్ట్ కి వారు ముంబై కి ఆహ్వానించారని తెలుస్తోంది. ఒక వేళ సంయుక్త కనుక ఆ లుక్ టెస్ట్ లో సక్సెస్ అయితే వెంటనే హిందీ సినిమా మొదలయ్యే అవకాశాలు ఉన్నాయి.సౌత్ నుంచి వెళ్లి బాలీవుడ్ లో జెండా పాతిన హీరోయిన్స్ చాలా తక్కువ మంది. కొద్ది మంది కొన్నాళ్ల పాటు సందడి చేసినా కూడా సుదీర్ఘ కాలం పాటు బాలీవుడ్ లో కొనసాగింది, కొనసాగుతున్నది చాలా చాలా తక్కువ మంది. కనుక సంయుక్త మీనన్ బాలీవుడ్ లో ఎంట్రీ ఇస్తే ఎలాంటి పరిస్థితులు ఉంటాయి అనేది చూడాలి.హిందీ లో వరుసగా సినిమాలు చేస్తే సంయుక్త సౌత్ సినిమాలను తగ్గించడంతో పాటు, పారితోషికం పెంచే అవకాశాలు కూడా ఉన్నాయి. కనుక ఈ ఏడాది లో సంయుక్త కెరీర్ లో అత్యంత కీలకంగా ఆమె సన్నిహితులు మరియు మీడియా వర్గాల వారు కామెంట్స్ చేస్తున్నారు.

# దుల్కర్.. సడన్ యూటర్న్?

దిగ్గజ దర్శకుడు మణిరత్నంతో ఒకప్పుడు సౌత్ స్టార్ హీరోలందరూ కచ్చితంగా సినిమా చేయాలని అనుకునేవారు. బాలీవుడ్ నటులు కూడా ఆయనతో మూవీ అంటే ఇంట్రెస్ట్ చూపించేవారు. కానీ ఇప్పుడు సీన్ మారినట్లు వార్తలు వస్తున్నాయి. మణిరత్నం లేటెస్ట్ ప్రాజెక్ట్ థగ్ లైఫ్ నుంచి యంగ్ హీరోలంతా తప్పుకున్నట్లు సినీ వర్గాల్లో టాక్ నడుస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో కమల్



హాసన్ హీరోగా నటిస్తుండగా.. సీనియర్ బ్యూటీ త్రిష హీరోయిన్ గా యాక్ట్ చేస్తోంది. అందాల బోల్డ్ యానిమల్ షో అదుర్స్ పీరియాడికల్ యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతున్న ఈ సినిమాలో కమల్ తో పాటు యంగ్ హీరోలు జయం రవి, దుల్కర్ సల్మాన్ కీలక పాత్రలు పోషిస్తున్నట్లు కొన్ని నెలల క్రితం మూవీ యూనిట్ ప్రకటించింది. డేట్స్ ఇష్యూతో పాటు పలు కారణాల వల్ల వారిద్దరూ ఒకరి తర్వాత మరొకరు తప్పుకున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. దీంతో వారి రోల్స్ కోసం కార్తి, శింబు, విజయ్ సేతుపతితో పాటు చాలా మంది పేర్లను మేకర్స్ పరిశీలించినట్లు తెలుస్తోంది. తాజాగా ఈ ప్రాజెక్టుకు సంబంధించి కొత్త అప్డేట్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. దుల్కర్ సల్మాన్, జయం రవి ఈ ప్రాజెక్టుకు మళ్లీ తిరిగి వచ్చారని తెలుస్తోంది. త్వరలోనే ఈ విషయంపై క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్. శింబు కూడా ఈ సినిమాలో నటిస్తారని, డ్యుయెల్ రోల్ లో కనిపించనున్నారని టాక్. దాదాపు 200 కోట్ల బడ్జెట్‌తో థగ్ లైఫ్ మూవీ తెరకెక్కుతున్నట్లు సినీ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ సినిమాలో ఐశ్వర్య లక్ష్మి, గౌతమ్ కార్తీక్, నాజర్ తో పాటు పలువురు నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఇక ఈ మూవీ కోసం 35 ఏళ్ల తర్వాత కమల్ హాసన్, మణిరత్నం చేతులు కలిపారు. గతంలో వీరిద్దరి కాంబినేషన్ లో వచ్చిన నాయకుడు.. కోలీవుడ్ కల్ట్ క్లాసిక్ మూవీగా నిలిచింది. నాయకుడు తర్వాత కమల్ హాసన్ తో మళ్లీ మణిరత్నం సినిమాలు చేయలేకపోయారు. ఇప్పుడు థగ్ లైఫ్ లో కమల్ ను నెగిటివ్ షేడ్స్ లో మణిరత్నం చూపించనున్నారని అంటున్నారు. కమల్ హాసన్ ద్విపాత్రాభినయం చేయనున్నట్లు కూడా చెబుతున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన కమల్ లుక్, గ్లింప్స్ కు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. మరి ఈ సినిమా ఎలా ఉంటుందో వేచి చూడాలి.


# దోసకాయ తినడానికి మాత్రమే కాదు, వేసవిలో ఈ సమస్యలన్నింటీని దూరం చేస్తుంది? అవేంటో మీకు తెలుసా

మార్చి నెలలో మెల్లిమెల్లిగా ఎండలు మొదలయ్యాయి. అలాగే, వేసవిలో, మీరు నిర్జలీకరణం, అధిక చెమట, ఆకలి లేకపోవడం, ఎరుపు లేదా వేడి దద్దుర్లు మరియు అలసట వంటి చర్మ సమస్యలను ఎదుర్కోవడం సహజం.ఈ సందర్భంలో ఆహారం మార్చాలి. శరీరాన్ని చల్లబరిచే ఆహారానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. సీజన్ ప్రకారం పండ్లు, కూరగాయలు తినడం వల్ల వేసవిలో సంపూర్ణ పోషకాహారం పొందవచ్చు. దీంతో వేసవిలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలను శాశ్వతంగా దూరం చేసుకోవచ్చు.శరీరాన్ని చల్లగా ఉంచే ఆహారాల జాబితా చాలా పెద్దది.



వీటిలో, మీరు మీ శరీరాన్ని చల్లబరిచే ఆరోగ్యకరమైన మరియు రుచికరమైన ఆహారాన్ని తినాలనుకుంటే, దోసకాయ ఉత్తమ ఎంపిక. దీన్ని కీరదోసకాయ అని కూడా పిలుస్తారు. దోసకాయ తినడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది. దోసకాయను వేసవిలో తీసుకోవాలి. ఎందుకంటే ఇది శరీరం నుండి విషాన్ని తొలగించడానికి పనిచేస్తుంది. దోసకాయ చర్మ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. శరీరానికి త్వరగా శక్తిని ఇస్తుంది. వేసవిలో దోసకాయ తినడం వల్ల కలిగే ప్రయోజనాలను గురించి మనం ఈ కథనంలో తెలుసుకుందాం.అగ్నిమాపక యంత్రాల్లో మీకు కనీసం 'ంఃఅ' లైనా తెలుసా? లేదా? అగ్నిమాపక యంత్రాల్లో మీకు కనీసం 'ంఃఅ' లైనా తెలుసా? లేదా?నీటి శాతం ఎక్కువగా ఉంటుంది, డీహైడ్రేషన్ నుండి ఉపశమనం కలుగుతుంది:దోసకాయలో 95% నీరు ఉంటుంది. మండే ఎండల వల్ల శరీరాన్ని డీహైడ్రేషన్ నుంచి కాపాడుతుంది. దోసకాయ శరీరం నుండి విషాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. ఇందులోని నీరు శరీరాన్ని శుభ్రపరచడానికి మరియు శరీరంలోని వ్యర్థాలను తొలగించడానికి సహాయపడుతుంది.వివిధ పోషకాలు పుష్కలంగా ఉంటాయిదోసకాయలో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. అలాగే ఇందులో పీచు, పొటాషియం, మెగ్నీషియం ఎక్కువగా ఉంటాయి. ఈ పోషకాలన్నీ రక్తపోటును తగ్గించడమే కాకుండా మూత్రవిసర్జన లక్షణాలను కూడా కలిగి ఉంటాయి. అదనంగా, పొటాషియం మరియు నీటి కంటెంట్ రక్తపోటును అదుపులో ఉంచుతుంది.క్యాన్సర్ నివారిస్తుంది:దోసకాయలో క్యాన్సర్‌తో పోరాడే గుణాలు ఉన్నాయి. కుకుర్బిటాసిన్ ః అనేది దోసకాయలో సమృద్ధిగా ఉండే సహజ పదార్థం. దీనిలో, అపోప్టోసిస్-ఇండక్షన్ ఏర్పడుతుంది .ఇది వివిధ మానవ క్యాన్సర్ కణాలతో పోరాడటానికి సహాయపడుతుంది. ఇది కాకుండా, దోసకాయ యొక్క చర్మం తేనె యొక్క మంచి మూలం. ఇది మలబద్ధకం సమస్యను నయం చేస్తుంది. పొట్టలోని టాక్సిన్స్ ను తొలగించి, కోలన్ క్యాన్సర్ ను కొంత వరకు నివారిస్తుంది.రక్తపోటును నియంత్రిస్తుంది:దోసకాయ ఫైబర్, మెగ్నీషియం మరియు పొటాషియం యొక్క పవర్ హౌస్. ఈ పోషకాలు రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయి. దోసకాయలో పొటాషియం మరియు నీరు పుష్కలంగా ఉంటాయి. ఈ కారణంగా, అవి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి.శుక్ర సంచారము ద్వారా ఏర్పడిన రాహు-శుక్ర సంయోగం ఈ 3 రాశులకు శుభ ఫలితాలుశుక్ర సంచారము ద్వారా ఏర్పడిన రాహు-శుక్ర సంయోగం ఈ 3 రాశులకు శుభ ఫలితాలుచర్మానికి మంచిది:దోసకాయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా మీ చర్మానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఇది స్కిన్ టోనర్‌గా పనిచేస్తుంది. చర్మం మంట లేదా కళ్ల కింద కనిపించే నల్లటి వలయాలకు దోసకాయ ముక్కలను ఉపయోగించడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి.

# మహేష్, బన్నీ విజయ్... ఇప్పుడు రవితేజ!



టాలీవుడ్ హీరోల్లో దాదాపు అంతా కూడా సైడ్ ఇన్‌కమ్ విషయంలో చాలా సీరియస్ గా ప్రయత్నాలు చేస్తూ ఉన్నారు. ఏడాదికి ఒకటి రెండు సినిమాలు చేయడం గగనంగా మారింది. దాంతో ఇతర ఆదాయ మార్గాలు అన్వేషించడం మంచిది అని గత కొన్ని సంవత్సరాలుగా హీరోలు భావిస్తున్నారు.అందులో భాగంగా కొందరు నిర్మాణ రంగంలోకి వెళ్తే, కొందరు బిజినెస్ రంగంలో అడుగు పెడుతున్నారు. కొందరు బ్రాండ్ అంబాసిడర్ గా చేస్తున్నారు. ఇక కొందరు ఇండస్ట్రీలోనే ఎగ్జిబిటర్స్ గా అంటే థియేటర్స్ యజమానులుగా లేదా మల్టీ ప్లెక్స్ ల అధిపతులుగా మారుతున్నారు. అందాల బోల్డ్ యానిమల్ షో అదుర్స్ మల్టీ ప్లెక్స్ లపై ఆసక్తి ఉన్న హీరోలకు ఏషియన్ సినిమాస్ వారు కలుస్తున్నారు. ఇప్పటికే ఏషియన్ వారు మహేష్ బాబుతో ఏఎంబీ ని అల్లు అర్జున్ తో ఏఏఏ ను విజయ్ దేవరకొండతో కలిసి ఏవీడి మల్టీ ప్లెక్స్ లను ప్రారంభించిన విషయం తెల్సిందే. ఈ జాబితాలో రవితేజ మల్టీ ప్లెక్స్ కూడా జాయిన్ అవ్వబోతుంది. సహాయ దర్శకుడిగా సినీ కెరీర్ ను ప్రారంభించిన రవితేజ హీరోగా టాలీవుడ్ లో తనకంటూ ప్రత్యేక స్థానంను ఏర్పర్చుకున్నాడు. సుదీర్ఘ కాలంగా ఇండస్ట్రీలో కొనసాగుతున్న రవితేజ ఈ మధ్య కాలంలో నిర్మాణం మొదలు పెట్టాడు. ఇప్పుడు మల్టీప్లెక్స్ బిజినెస్ లో అడుగు పెట్టబోతున్నాడు. ం హైదరాబాద్ లోని కమర్షియల్ ప్రాంతాల్లో ఒకటి అయిన దిల్‌సుఖ్ నగర్ లో ఏషియన్ సినిమాస్ తో కలిసి రవితేజ ఏఆర్‌టీ సినిమాస్ అనే మల్టీప్లెక్స్ ను నిర్మిస్తున్నారు. రవితేజ బ్రాండ్ ఇమేజ్ తో ఇప్పటికే అక్కడ ఈ మల్టీప్లెక్స్ గురించి బాగా పబ్లిసిటీ దక్కింది. ఇటీవలే అక్కడ పూజా కార్యక్రమాలు జరిగాయి. ఏషియన్ సినిమాస్ కు చెందిన వారితో పాటు హీరో దగ్గుబాటి అభిరామ్ ఇంకా కొందరు పాల్గొన్నారు. ఆరు స్క్రీన్స్ తో నిర్మాణం జరుగుతున్న ఈ మల్టీప్లెక్స్ ను అతి త్వరలోనే ప్రేక్షకులకు అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు గాను పనులు జరుగుతున్నాయట.

# ఆర్సీబీని ఏకి పారేసిన టెన్నిస్ దిగ్గజం?.. అమ్మిపారేయండంటూ అసహనం

ఆర్సీబీ యాజమాన్యంపై భారత టెన్నిస్ దిగ్గజం.. డబుల్స్, మిక్సడ్ డబుల్స్ స్పెషలిస్ట్ (12 గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ విన్నర్) మహేశ్ భూపతి తీవ్రస్థాయి ధ్వజమెత్తాడు.ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో ఆర్సీబీ చెత్త ప్రదర్శన నేపథ్యంలో భూపతి అసహనం వ్యక్తం చేశాడు. నిన్న (ఏప్రిల్ 15) ఆర్సీబీపై సన్‌రైజర్స్ రికార్డు స్కోర్ చేసిన అనంతరం భూపతి ట్విటర్ వేదికగా స్పందిస్తూ ఇలా అన్నాడు.క్రికెట్ అభిమానులు, ఐపీఎల్ అభిమానులు, ఆటగాళ్ళ కోసం బీసీసీఐని విజ్ఞప్తి చేస్తున్నా. బీసీసీఐ చొరవ తీసుకుని ఆర్సీబీని స్పోర్ట్స్ ఫ్రాంచైజీ నిర్మాణంపై శ్రద్ధ చూపే



కొత్త యాజమాన్యానికి అప్పగించండి. ఆర్సీబీ తాజా ప్రదర్శన చాలా బాధాకరం అంటూ భూపతి తన ట్వీట్‌లో పేర్కొన్నాడు.స్వతహాగా ఆర్సీబీ అభిమాని అయిన భూపతి తన ఆరాధ్య ఆటగాళ్లతో కూడిన ఫ్రాంచైజీ పేలవ ప్రదర్శన చూసి విరక్తి చెంది ఈ ట్వీట్ చేశాడని తెలుస్తుంది. భూపతి విరాట్, డుప్లెసిస్‌లను బాగా అభిమానిస్తాడు. విరాట్‌పై అభిమానాన్ని భూపతి గతంలో చాలా సందర్భాల్లో బహిర్గతం చేశాడు. ఆర్సీబీ తాజా దుస్థితికి యాజమాన్య వైఖరి కారణమని భావిస్తున్న భూపతి కొత్త యాజమాన్యానికి ఫ్రాంచైజీ బాధ్యతలు అప్పజెప్పాలని బీసీసీఐని కోరాడు.ఈ సీజన్‌లో ఆర్సీబీ ఏడు మ్యాచ్‌ల్లో ఆరింట ఓడి పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో ఉన్న విషయం తెలిసిందే. నిన్న జరిగిన సన్‌రైజర్స్-ఆర్సీబీ మ్యాచ్ విషయానికొస్తే.. బౌలర్ల చెత్త ప్రదర్శన కారణంగా ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ 25 పరుగుల తేడాతో పరాజయంపాలైంది.తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్.. ట్రవిస్ హెడ్ (41 బంతుల్లో 102; 9 ఫోర్లు, 8 సిక్సర్లు), హెన్రిచ్ క్లాసెన్ (31 బంతుల్లో 67; 2 ఫోర్లు, 7 సిక్సర్లు), అబ్దుల్ సమద్ (10 బంతుల్లో 37 నాటౌట్; 4 ఫోర్లు, 3 సిక్సర్లు), అభిషేక్ శర్మ (22 బంతుల్లో 34; 2 ఫోర్లు, 2 సిక్సర్లు), మార్క్రమ్ (10 బంతుల్లో 37 నాటౌట్; 4 ఫోర్లు, 3 సిక్సర్లు) శివాలెత్తిపోవడంతో నిర్ణీత ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 287 పరుగులు చేసింది.ఛేదనలో విరాట్ కోహ్లి (20 బంతుల్లో 42; 6 ఫోర్లు, 2 సిక్సర్లు), డుప్లెసిస్ (28 బంతుల్లో 62; 7 ఫోర్లు, 4 సిక్సర్లు), దినేశ్ కార్తీక్ (35 బంతుల్లో 83; 5 ఫోర్లు, 7 సిక్సర్లు), మహిపాల్ లోమ్రార్ (11 బంతుల్లో 19; 2 సిక్సర్లు), అనూజ్ రావత్ (14 బంతుల్లో 25 నాటౌట్; 5 ఫోర్లు) మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడినప్పటికీ ఆర్సీబీ లక్ష్యానికి 26 పరుగుల దూరంలో నిలిచిపోయింది. డీకే ఆఖర్లో జూలు విదిల్చినప్పటికీ లక్ష్యం పెద్దది కావడంతో ప్రయోజనం లేకుండా పోయింది.

# చరిత్రపుటల్లోకెక్కిన సన్‌రైజర్స్-ఆర్సీబీ మ్యాచ్.. చాలా వరకు టీ20 రికార్డులు బద్దలు

ఐపీఎల్ 2024సీజన్‌లో భాగంగా ఆర్సీబీ-సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య నిన్న (ఏప్రిల్ 15) జరిగిన మ్యాచ్ చాలా వరకు టీ20 రికార్డులను బద్దలు కొట్టింది.ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ చేసిన స్కోర్ (287/3) 17 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలోనే అత్యధికం కాగా.. పొట్టి క్రికెట్ చరిత్రలో రెండో అత్యధిక టీమ్ స్కోర్‌గా (గతేడాది ఏషియన్ గేమ్స్‌లో నేపాల్ మంగోలియాపై చేసిన 314 పరుగుల స్కోర్ టీ20ల్లో అత్యధికం) రికార్డైంది.ఈ రికార్డులే కాక ఈ మ్యాచ్‌లో మరెన్నో చిన్నా చితక రికార్డులు నమోదయ్యాయి. మ్యాచ్ విషయానికొస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్.. ట్రవిస్ హెడ్ (41 బంతుల్లో 102; 9 ఫోర్లు, 8 సిక్సర్లు), హెన్రిచ్ క్లాసెన్ (31 బంతుల్లో 67; 2 ఫోర్లు, 7 సిక్సర్లు), అబ్దుల్ సమద్ (10 బంతుల్లో 37 నాటౌట్; 4 ఫోర్లు, 3 సిక్సర్లు), అభిషేక్ శర్మ (22 బంతుల్లో 34; 2 ఫోర్లు, 2 సిక్సర్లు), మార్క్రమ్ (10 బంతుల్లో 37 నాటౌట్; 4 ఫోర్లు, 3 సిక్సర్లు) శివాలెత్తిపోవడంతో నిర్ణీత ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 287 పరుగులు చేసింది. ఆర్సీబీ బౌలర్లలో ఫెర్గ్యూసన్ 2, టాప్లే ఓ వికెట్ పడగొట్టాడు.కష్టసాధ్యమైన లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఆర్సీబీ.. పోరాడితే పోయేదేమీ లేదనుకుని చివరి నిమిషం వరకు గెలుపు కోసం ప్రయత్నించింది.